మహాలక్ష్మి ప్రశ్న శాస్త్రం



కె. రామకృష్ణ

జె. మల్లికార్జున స్వామి
ముత్తుకూరు (గూ)"

మహాలక్ష్మి
ప్రశ్నశాస్త్రం



ప్రతులకు
తెలుగు బుక్ హౌస్
3-3-862, ఆర్యసమాజ్ ఎదురు వీధి,
కాచిగూడ క్రాస్ రోడ్స్,బాగ్ బజార్ ఎదురువీధిలో, హైదరాబాద్ - 500 027
040-65347374, 9247446497

సూచిక

మహాలక్ష్మి ప్రశ్నశాస్త్రం

ప్రశ్న శాస్త్ర సహాయంతో ఎటువంటి ప్రశ్నలకైనా సమాధానం చెప్పవచ్చు జన్మ జాతకం లేనివారికి ప్రశ్నద్వారా 'నష్టజాతక పద్ధతి' ద్వారా జాతక చక్రాన్ని నిర్మించి ఫలితాలు చెప్పవచ్చు. జ్యోతిష్యం మొదటిలో త్రిస్కంధాత్మకంగా వుండేది. స్కంధం అంటే శాఖ లేదా కొమ్మ అని అర్థం. త్రిస్కంధాలు: 1) సిద్ధాంతం, 2) సంహిత 3) హెూర. కాలక్రమంలో మమార్షులు జ్యోతిష్యాన్ని పంచస్కంధాత్మకంగా నిర్మించి భవిష్యత్ తరాలకు మహాప్రసాదంగా అందించారు.

పంచస్కంధాలు:

1) సిద్ధాంతం 2) సంహిత 3) హెూర 4) ప్రశ్న 5) శకునం.

ప్రశ్న 3 రకాలుగా విభజింపపడింది.

1) ప్రశ్నాక్షర సిద్ధాంతం 2) ప్రశ్నలగ్న సిద్ధాంతం 3) స్వర విజ్ఞాన సిద్ధాంతం.

ప్రశ్నలోని అక్షరాలనుబట్టి ప్రశ్నభావాన్ని, ఫలితాన్ని చెప్పడం యిందులో జరుగుతుంది.

ప్రశ్నలగ్న సిద్ధాంతం: పృచ్ఛకుడు (ప్రశ్నించిన వ్యక్తి) సమయానికి జాతక చక్రాన్ని తయారుచేసుకుని అప్పటి లగ్నం, గ్రహలస్థితిని అనుసరించి చెప్పేది ప్రశ్నలగ్న సిద్ధాంతం. ఈ పుస్తకం ఈ విధానాన్ని వివరిస్తుంది. ఎందుకంటే ప్రస్తుతం విరివిగానూ ఫలదాయకంగానూ ఈ పద్ధతే వాడుకలో వుంది. జ్యోతిషం నేర్చుకుంటున్నవారికి ప్రశ్న శాస్త్రం జ్ఞానం తప్పనిసరి.

ఈ పుస్తకంలో వివరింపబడిన ప్రశ్నలు క్రింది విధంగా ఉన్నాయి.

1. వివాహ ప్రశ్న
2. సంతాన ప్రశ్న
3. ఉద్యోగ ప్రశ్న
4. విదేశీ ఉద్యోగ ప్రశ్న
5. చోర ప్రశ్న (వస్తువు దొంగతనం)
6. పారిపోయిన / తప్పిపోయిన వ్యక్తి ప్రశ్న
7. ఆరోగ్య ప్రశ్న
8. కోర్టు కేసు గురించిన ప్రశ్న
9. నిధి ప్రశ్న
10. స్థిరాస్తి ప్రశ్న

పృచ్ఛకుడు ప్రశ్న అడగడానికి వచ్చినపుడు గల సమయానికి జాతక చక్రాన్ని కంప్యూటర్ లేదా పంచాంగం ద్వారా నిర్మించుకోవాలి. యిప్పుడు ఫలిత విశ్లేషణకు కొన్ని పదాలకు వివరణ తెలుసుకోవాలి.

1. **శీర్షోదయ రాసులు:**(మిధునం, సింహం, కన్య, తుల, వృశ్చికం, కుంభం) శీర్షోదయ రాశులు. అనగా తలతో ఉదయించేవి. ప్రశ్న లగ్నం పై లగ్నాలలో ఒకటైతే అది శ్రీఘ్రంగా ఫలితం యివ్వగలదని అర్థం.

2. **వృష్ఠోదయరాశి:** మేషం, వృషభం, కర్కాటకం, ధనుస్సు, మకరం. క్రింది భాగంతో లేదా పాదాలతో ఉదయించేది పృష్ఠోదయరాశి.

3. **ఉభయోదయరాశి:** మీనం. ఒకే సారి తల, పాదాలతో ఉదయించేది.

4. నరరాసులు: కన్య, తుల, మిధునం, కుంభం.

5. ద్విపదరాసులు: మిధునం, కన్య, తుల, కుంభం, ధనుస్సు ప్రధమార్ధం, మకరం ద్వితీయార్ధం.

6. చతుష్పాదరాశులు: వృషభం, మేషం, సింహం, మకరం ప్రధమార్ధం (మొదటి సగం), ధనుసు ద్వితీయార్ధం (రెండవసగం)

ఒకటికంటే అధిక ప్రశ్నలు అడిగినపుడు: సమాధానం చెప్పు విధానం పృచ్ఛకుడు (ప్రశ్నించు వ్యక్తి) ఒకటి కంటే ఎక్కువ ప్రశ్నలడిగినపుడు

మొదటి ప్రశ్న – లగ్నం నుంచి పరిశీలించి సమాధానం చెప్పాలి.

2వ ప్రశ్న – చంద్రలగ్నం నుంచి (చంద్రుడున్న రాశిని లగ్నంగా భావించి) పరిశీలన చేసి సమాధానం చెప్పాలి.

3వ ప్రశ్న – రవి లగ్నం నుంచి (రవి వున్న రాశిని లగ్నంగా భావించి) పరిశీలన చేసి సమాధానం చెప్పాలి.

4వ ప్రశ్న – గురులగ్నం నుంచి (గురువున్న రాశిని లగ్నంగా భావించి) పరిశీలన చేసి సమాధానం చెప్పాలి.

5వ ప్రశ్న – శుక్రలగ్నం నుంచి (శుక్రుడున్న రాశిని లగ్నంగా భావించి పరిశీలన చేసి సమాధానం చెప్పాలి.

6వ ప్రశ్న – బుధలగ్నం నుంచి పరిశీలించి చెప్పాలి.

గ్రహాల శుభత్వాన్ని ఆధారంగా అవరోహణ క్రమంలో పై విధంగా ప్రశ్నలకు సమాధాన క్రమం నిర్ణయింపబడింది.

రాశుల తత్వాలు: 12 రాశులు 4 తత్వాలుగా విభజింపబడినాయి.

1) అగ్నితత్త్వం 2) భూతత్త్వం 3) వాయుతత్త్వం 4) జలతత్త్వం (అభూవాజ)

1) అగ్నితత్త్వ రాశులు: మేషం, సింహం, ధనుస్సు

2) భూతత్త్వ రాశులు: వృషభం, కన్య, మకరం

3) వాయుతత్త్వ రాశులు: మిధునం, తుల, కుంభం

4) జలతత్త్వ రాశులు: కర్కాటకం, వృశ్చికం, మీనం

కేంద్రములు: 1, 4, 7, 10 స్థానాలు కేంద్రములు లేదా కంటకములు

కోణములు: 1, 5, 9 స్థానాలు కోణస్థానములు.

కేంద్రకోణం: లగ్నం లేదా 1వ స్థానం కేంద్రం మరియు కోణ స్థానం కాబట్టి అన్నిటికన్నా లగ్నాధిపతి అధిక శుభుడు.

ఫణఫరములు: 2, 5, 8, 11 స్థానాలు

అపోక్లీబములు: 3, 6, 9, 12

ఉపచయములు: 3, 6, 10, 11

త్రిషడాయములు: 3, 6, 11 (త్రి, 3, షట్, 6, ఆయం 11)

గ్రహములకు దృష్టులు: అన్ని గ్రహాలు తానున్న స్థానం నుంచి 7వ స్థానాన్ని చూస్తాయి. శని, గురు, కుజులకు అదనంగా విశేషదృష్టులుగలవు. శని=3,7,10, గురువు=5,7,9, కుజుడు=4,7,8 తామున్న చోటునుండి పై స్థానాలను చూస్తారు.

ప్రశ్న శాస్త్రరీత్యా లగ్నం నుంచి గల 12 భావాల కారకత్వాలు:

I.M.P

1. లగ్నం లేదా తనుభావము: ఆరోగ్యం, ఆకారము, కష్టము, సుఖము, ఆయుర్దాయము లగ్నం నుంచి పరిశీలించాలి.

2. ధనభావము లేదా కుటుంబ భావం: విలువైన వస్తువులు, లోహములు, వస్త్రములు, గుబ్బం, వెండి, బంగారం నిల్వ ధనం ద్వితీయంలో పరిశీలించాలి.

3. **తృతీయభావము:** సోదరుల పరిస్థితి, పరాక్రమము, సహకారము, సేవకులు, దగ్గర ప్రయాణాలు.

4. **చతుర్థభావము:** పాతాళం, ఇల్లు, స్థిరాస్తులు, పొలం, సుఖం, తల్లి, ఔషధములు, ప్రతిపక్షం.

5. **పంచమభావము:** మంత్ర ఉపాసన, ప్రబంధరచన, సంతానం, సంతానం వలన కలుగు లాభం లేదా నష్టం, ప్రేమ వ్యవహారాలు.

6. **షష్ఠభావము:** శతృ, రోగ, ఋణములు, మేనమామ, యుద్ధములు, కోర్టుకేసులు.

7. **సప్తమభావము:** కళత్రము, కామవాంఛలు, వ్యాపారము, వ్యాపారభాగస్తుడు.

8. **అష్టమ భావము:** ఆయువు, మరణము, బంధుజనుల కష్టసుఖములు, మృతధనం.

9. **నవమభావము:** పూర్వజన్మ పుణ్యం, దీర్ఘయాత్ర లేదా విదేశీ ప్రయాణము, గురుజనులు, మరిది, మరదలు (సోదరునిభార్య), బావమరిది, తండ్రి.

10. **దశమ భావము:** ఆకాశము, జ్యోతిష్యం, వర్షపాతం, వృత్తి, తండ్రి ధనం, పోలీసు శాఖ.

11. **ఏకాదశ భావం లేదా లాభభావము:** అన్నిరకాల లాభములు, కార్యలాభం, వాహనలాభం, కన్యాలాభం, అత్తమామల యోగక్షేమములు ఈ స్థానంలో పరిశీలింప బడతాయి.

12. **వ్యయ భావం లేదా ద్వాదశ భావము:** వైద్యశాలలో చేర్పింపబడుట, శయ్యా సౌఖ్యం, దానము, త్యాగము, ఖర్చులు, విదేశంలో సుఖం, మేనమామ భార్య, బాబాయి, పెదనాన్న, మేనత్త, ఈ భావంలో పరిశీలించాలి.

రాశి చక్రంలో ప్రతి భావానికి కారకత్వాలు వున్నాయి. ఒకే విషయాన్ని 2 లేదా 3 భావాలలో పరిశీలించవలసి వస్తుంది.

I.M.P ఉదాహరణకు విద్య గురించి హైస్కూల్ వరకు ద్వితీయం, ద్వితీయాధిపతి, డిగ్రీవరకు చతుర్థాధిపతి, చతుర్థస్థానం, ఫి.జి, పి.హెచ్.డి నవమభావంలో లేదా నవమాధిపతిని బట్టి పరిశీలించాలి.

(2) వివాహం పరిశీలించవలసినపుడు సప్తమంలో భర్త లేక భార్య వుంటే 12లో వారివలన లభించే సౌఖ్యం వుంటుంది.

6వ భావంలో మేనమామ, మేనత్తలు వుంటారు 6కి సప్తమం 12 అవుతుంది కాబట్టి వ్యయభావంలో మేనమామ భార్యను, మేనత్త భర్తను పరిశీలించాలి.

ప్రయాణం పరిశీలించవలసి వస్తే తృతీయం దగ్గర ప్రయాణాలు, అనగా జిల్లా, రాష్ట్రం, దేశంలోపల ప్రయాణాలు తృతీయంలో పరిశీలించాలి, చతుర్థంలో జలమార్గం ద్వారా చేసే ప్రయాణాలు పరిశీలించాలి. ప్రయాణం, ప్రయాణంలో కష్టనష్టాలను సప్తమంలో పరిశీలించాలి. (9) నవమం, వ్యయంలో (12) విదేశీ ప్రయాణాలు పరిశీలించాలి.

ప్రశ్న పరిశీలించునపుడు గుర్తుండవలసిన ప్రధాన అంశములు:

IMP ప్రశ్నలో 2 విషయాలు ప్రధానంగా పరిశీలించాలి

1. లగ్నాధిపతి 2. కార్యాధిపతి

లగ్నాధిపతికి కార్యాధిపతికి సంబంధం కుదిరితే ప్రశ్న ఫలిస్తుందని గ్రహించాలి. ఉదాహరణకు ఉద్యోగప్రశ్న పృచ్ఛకుడు అడిగితే వృత్తిని దశమాధిపతి సూచిస్తాడు. ప్రశ్న లగ్నాధిపతి, ప్రశ్న దశమాధిపతి లగ్నంలోగానీ దశమంలోగానీ కలిసివుంటే ఖచ్చితంగా కొత్త

ఉద్యోగం వస్తుంది. ప్రమోషన్ గురించి అడిగితే ప్రమోషన్ వస్తుందని చెప్పాలి.

పృచ్ఛకుని (ప్రశ్నించు వ్యక్తి లక్షణములు): తన గురించో లేదా మరెవరి గురించి అయినా ప్రశ్నించదలచుకున్న వ్యక్తి శుభ్రంగా, శుచిగా తయారై జ్యోతిష్యుని వద్దకు వెళ్ళి తూర్పు, పడమర లేదా ఉత్తర దిక్కును చూసేలా కూర్చుని లేదా నుంచుని మంచి మనసుతో జ్యోతిష్యుని ప్రశ్నించాలి. జ్యోతిష్యుని పరీక్షించే ఉద్దేశంతో లేదా అవమాన పరచే ఉద్దేశంతో వెకిలి ప్రశ్నలు, వెకిలి చేష్టలు చేయరాదు. అడగదలచుకున్న ప్రశ్న లేదా ప్రశ్నలు చెప్పిన తరువాత తాను యివ్వదలచుకున్న దక్షిణ, పండు, ఫలం లేదా 11 రూ॥లు (తనస్థోమతకు తగిన విధంగా) సమర్పించుకుని సంతృప్తిగా మంచి ఆలోచనలతో వుంటే అతనికి కావలసినది లభిస్తుంది. జ్యోతిష్యశాస్త్రం మీద దైవజ్ఞుని (జ్యోతిష్యుని) మీద గౌరవం వుండాలి. గౌరవం లేకపోయినా వ్యతిరేకత, అమర్యాద లాంటి లక్షణాలు వుండరాదు. తపస్సుతో సమానమైనది జ్యోతిషశాస్త్ర అధ్యయనం. దైవజ్ఞులని గౌరవించడం, దక్షిణలతో సంతృప్తి పరచుకోవడం పృచ్ఛకుని విధి. ఈ రెండు చేయలేకపోయినా అగౌరవం, అమర్యాద లాంటి పాతకాలకు పృచ్ఛకుడు పాల్పడితే దగ్గరలో నాశనం పొంచి వున్నదని గ్రహించుకోవాలి. దక్షిణ యివ్వనపుడు కలిసిరాదని పృచ్ఛకుడు గ్రహించాలి.

దైవజ్ఞుని లక్షణాలు: ఉదయకాలమున లేచి శరీర శౌచ క్రియలు పూర్తి చేసుకుని, స్నానం చేసుకుని గాయత్రీ జపం లేదా సూర్య జపం చేసుకోవాలి. సూర్య నమస్కారాలు తప్పనిసరి. సూర్య భక్తుడైన దైవజ్ఞునికి అన్నింటా విజయలక్ష్మి వరించగలదు. దైవజ్ఞునికి దురలవాట్లు, దురాశ, సంపాదనే ధ్యేయంగా వ్యవహారశైలి ముమ్మాటికీ వుండరాదు, ధనాన్ని

ఆశించకుండా వ్యక్తుల శ్రేయస్సు, సమాజ శ్రేయస్సును కాంక్షించాలి. జ్యోతిషశాస్త్రం నిజంగా అధ్యయనం చేసి దైవంమీద అచంచల భక్తితో ఫలితాలు చేప్పే జ్యోతిష్యునికి సరస్వతీ దేవి జ్ఞానాన్ని, వాక్శుద్ధిని అనుగ్రహించి పునీతుణ్ణి చేస్తుంది.

పరస్పర గౌరవం: దైవజ్ఞులు ఒకరినొకరు పరస్పరం గౌరవించుకోవాలి. ఒక దైవజ్ఞుడు పెట్టిన ముహూర్తాన్ని లేదా చెప్పిన జాతకఫలాన్ని యింకొక దైవజ్ఞుడు సహేతుకత కోసం పరిశీలించవచ్చునేమో గానీ తప్పులు వెదకే ధోరణి, చులకనగా మాట్లాడే వైఖరి ఖచ్చితంగా తప్పే. అటువంటి సందర్భాలు తలెత్తకుండా చూసుకోవాలి. వాస్తు పండితులు కూడా దైవజ్ఞులే వాస్తు పండితులు, జ్యోతిష్యులు భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని మాత్రమే మార్పులు లేదా శాంతులు చెపుతారు. వీరంతా పరస్పరం గౌవవించుకోవడం మంచి సాంప్రదాయం.

దురుద్దేశముతో కూడిన ప్రశ్న: పృచ్ఛకుడు ధురుద్దేశంతో అనగా ఎటువంటి సమస్య లేకుండానే ప్రశ్నించడం. అడగవలసినది కాకుండా అర్ధంలేని ప్రశ్న అడగటం. పరీక్షించడానికి నీచమైన ఉద్దేశంతో, వెకిలి, వక్ర బుద్ధితో ప్రశ్నించే సందర్భాలు వుంటాయి అలాంటి నీచకృత్యాలకు అభివృద్ధిని కాంక్షించే వారెవరూ పాల్పడరాదు.

ఉదాహరణకు చనిపోయిన వారి జాతకం తెచ్చి ఫలితాలు చెప్పమనడం. ఇటువంటి మతిభ్రమించిన మూర్ఖులు దైవజ్ఞులకు అప్పుడప్పుడు ఎదురవుతారు. అటువంటి సందర్భంలో జాతక చక్రం వేసుకుంటే 4లో 10లో క్రూర గ్రహాలు వుంటే అది మరణించిన వ్యక్తి జాతకం అని గ్రహించి ఇది సమయంకాదని పంపివేయాలి. ఉదాహరణకు 4లో రాహువు, 10లో కేతువు లేదా 4లో కుజుడు, 10లో శని ఈ విధంగా

క్రూర గ్రహాలుంటే అది గతించిన వారి జాతకం.
ఇది రోగప్రశ్నకు కూడా ఉపకరిస్తుంది. రోగిదూత ప్రశ్నించినపుడు పై గ్రహస్థితి వుంటే రోగి బ్రతకడం అసంభవం.
అంతేకాక పృచ్ఛకుని నిజాయితీ లోపం, దురుద్దేశంతో కూడిన ప్రశ్నను క్రింది గ్రహస్థితి తెలియజేస్తుంది.
1. లగ్నంలో చంద్రుడు, ఏదైనా కేంద్రంలో శని (కేంద్రస్థానాలు 1,4,7,10) వుండి బుధుడు అస్తంగత్త్వం చెందివుంటే అది దురుద్దేశ ప్రశ్న అవుతుంది.
2. లగ్నంలో చంద్రుడు వుండి ఆ చంద్రుని పై బుధ, కుజుల దృష్టివుంటే అది దురుద్దేశ ప్రశ్న అవుతుంది.

కొత్తగా చదివేవారికి కూడా సులభంగా వుండడానికి 2 పేజీలు కేటాయిస్తాను.

మీనం ద్విస్వభావ	మేషం చరరాశి	వృషభం స్థిరరాశి	మిధునం ద్విస్వభావ
కుంభం స్థిరరాశి			కర్కాటకం చరరాశి
మకరం చరరాశి			సింహం స్థిరరాశి
ధనస్సు ద్విస్వభావ	వృశ్చికం స్థిరరాశి	తుల చరరాశి	కన్య ద్విస్వభావ

పైన యిచ్చినది సహజ జాతక చక్రం. మేషంతో మొదలుకొని మీనం వరకు 12 రాశులు

స్త్రీ, పురుష రాశులు

మీనం స్త్రీ	మేషం పురుష	వృషభం స్త్రీ	మిధునం పురుష
కుంభం పురుష			కర్కాటకం స్త్రీ
మకరం స్త్రీ			సింహం పురుష
ధనస్సు పురుష	వృశ్చికం స్త్రీ	తుల పురుష	కన్య స్త్రీ

అధిపతులు: మేషం, వృశ్చికం – కుజుడు
వృషభం, తుల – శుక్రుడు
మిథునం, కన్య – బుధుడు
కర్కాటకం – చంద్రుడు
సింహం – రవి
ధనుస్సు, మీనం – గురువు
మకరం, కుంభం – శనీశ్వరుడు లేదా శని

ఉదాహరణకు ప్రశ్నలగ్నం ధనుస్సు అయితే లగ్నాధిపతి, చతుర్ధాధిపతి, గురువు. ద్వితీయాధిపతి శని, తృతీయాధిపతి శని, పంచమాధిపతి, వ్యయాధిపతి, కుజుడు, షష్ఠాధిపతి, లఘాదిపతి శుక్రుడు, సప్తమ, టశమాధిపతి బుధుడు, అష్టమాధిపతి చంద్రుడు, నవమాధిపతి రవి అవుతారు. లగ్నాన్ని బట్టి పై అధిపతులు మారుతుంటారు.

ప్రశ్న ఫలించు సమయ నిర్ణయం: అడిగిన ప్రశ్న ఫలవంతంగా వుంటుందని, పని ఖచ్చితంగా అవుతుందని దైవజ్ఞుడు నిర్ణయించుకుంటే ఎన్ని రోజులలో ఫలితం వస్తుందనేది నిర్ణయించ వలసినది ప్రధాన విషయం.

ప్రశ్న సమయానికి లగ్న చక్రం, నవాంశలగ్న చక్రం తయారు చేసుకుంటే నవాంశ చక్ర లగ్నాధిపతి ఆ ప్రశ్న ఎంతకాలంలో ఫలిస్తుందో తెలుపుతాడు.

నవాంశలగ్నాధిపతి రవి అయితే - 1 ఆయనం లేదా 6 నెలలు. (ఆయనములు 2. దక్షిణాయనం ఉత్తరాయణం)

నవాంశలగ్నాధిపతి చంద్రుడు అయితే - 1 క్షణం

నవాంశలగ్నాధిపతి కుజుడు అయితే - 1 రోజు

నవాంశలగ్నాధిపతి బుధుడు అయితే - 1 ఋతువు (2నెలలు)

నవాంశలగ్నాధిపతి గురుడు అయితే - 1 నెల

నవాంశలగ్నాధిపతి శుక్రుడు అయితే - 1 పక్షం లేదా 15 రోజులు

నవాంశలగ్నాధిపతి శని అయితే - 1 సంవత్సరం.

ప్రశ్న ఫలించి ఖచ్చితంగా విజయవంతమయ్యే యోగములు:

1. లగ్నం స్థిరరాశి అయ్యి చంద్రుడు చరరాశిలో ఉంటే ప్రశ్న ఫలిస్తుంది.

		లగ్నం	
	ప్రశ్న చక్రం		
		చంద్ర	

పైన వృషభ లగ్నం స్థిర రాశి. చంద్రుడు చర రాశిలో ఉన్నాడు. ఈ సందర్భంలో అడిగిన ప్రశ్న ఫలవంతం అవుతుంది.

దీనికి వ్యతిరేకంగా లగ్నం చరరాశి అయ్యి చంద్రుడు స్థిర రాశిలో వుంటే ప్రశ్న లేదా పని ఫలించదు.

2. లగ్నం స్థిరరాశి, పురుషరాశి కూడా అయ్యి చంద్రుడు చరరాశిలో వుంటే పని అవుతుంది.

	ప్రశ్న చక్రం		
			లగ్నం సింహం,పురుష
		చంద్ర	

పై సందర్భంలో లగ్నం సింహలగ్నం. ఇది స్థిరరాశి మరియు పురుషరాశి. చంద్రుడు చరరాశి అయిన తులలో వున్నాడు. ప్రశ్న ఖచ్చితంగా ఫలిస్తుందని చెప్పవచ్చు.

3. ప్రశ్నలగ్నం పురుషరాశి అయితే పని అవడానికి పూర్తిగా అవకాశం వుంది. కాని మిగతా గ్రహస్థితిని కూడా పరిశీలించాలి.

	లగ్నం మేషం,పురుష		
	ప్రశ్న చక్రం		కుజుడు
		చంద్ర	

పై ప్రశ్న సమయానికి మేషలగ్నం అయ్యింది. ఇది మంచి సూచనే. లగ్నం పురుషరాశిలో పడింది కాబట్టి సగం పని తేలిక అయ్యింది. కానీ. లగ్నాధిపతి 4లో నీచలో వుంటే పని కాదు. 10లో ఉచ్ఛలో వుంటే పని అవుతుంది. లేదా లగ్నాధిపతి కుజుడు 3,6,10,11 అనగా ఉపచయాలలో ఉంటే పని అవుతుంది. కాబట్టి పురుషరాశి అయినాక గ్రహస్థితిని కూడా పరిశీలించి ఫలితం చెప్పాలి.

అగ్ని, భూ, వాయు, జలతత్త్వరాశులు క్రింది విధంగా ఉంటాయి.

మీనం జల	మేషం అగ్ని	వృషభం భూ	మిధునం వాయు
కుంభం వాయు			కర్కాటకం జల
మకరం భూ			సింహం అగ్ని
ధనస్సు అగ్ని	వృశ్చికం జల	తుల వాయు	కన్య భూ

నర, ద్విపద, చతుష్పాద రాశులు క్రింది విధంగా ఉంటాయి

మీనం జల	మేషం చతుష్పాద	వృషభం చతుష్పాద	మిధునం నర
కుంభం నర			కర్కాటకం
ద్విపద / చతు			సింహం చతుషాపద
చతు / ద్విపద	వృశ్చికం	తుల నర	కన్య నర

పైన ప్రధమార్ధం అంటే పై రాశిలో మొదటి 15డిగ్రీలు. ద్వితీయార్ధం

అంటే రెండవ భాగం అనగా 16 నుండి 30 డిగ్రీలు

4. ప్రశ్నలగ్నం శీర్షోదయరాశి అయితే పని లేదా ప్రశ్న ఫలిస్తుంది. శీర్షోదయరాశి శ్రీఘ్రంగా పనికావడానికి, శుభానికి సూచన. అయితే గ్రహాల స్థితిని కూడా సమన్వయం చేసి ఫలితం చెప్పాలి.

5. ప్రశ్నలగ్నం పృష్ఠోదయం అయితే ప్రశ్న ఫలించకపోవచ్చు. గ్రహస్థితిని కూడా పరిశీలించాలి. ప్రశ్నలో పృష్ఠోదయలగ్నం

అశుభశూచకం.

6. ప్రశ్నలగ్నం చతుష్పాద, ద్విపద రాశులలో పడినపుడు శుభగ్రహాల దృష్టి ఉంటే ప్రశ్న ఫలిస్తుంది.

శుభగ్రహాలు: గురు, శుక్ర, బుధ, పూర్ణచంద్రుడు

7. ప్రశ్నలగ్నం చతుష్పాద, ద్విపద రాశులలో పడినపుడు క్రూరగ్రహాల దృష్టి ఉంటే ప్రశ్న ఫలించదు.

క్రూర గ్రహాలు: రవి, కుజ, శని, క్షీణచంద్రుడు.

8. లగ్నాధిపతికి కార్యాధిపతికి యుతి ఉంటే ప్రశ్న ఫలిస్తుంది. ఉదాహరణకు వివాహ ప్రశ్నలో లగ్నాధిపతి వరుడు అనుకుంటే సప్తమాధిపతి కార్యాధిపతి లేదా వదువు అవుతుంది. వీరిద్దరి యుతి ప్రశ్న ఫలిస్తుందనడానికి ఖచ్చితమైన సూచన. అలాగే వివాహ కారకుడైన శుక్రుడు కూడా కార్యాధిపతి అవుతాడు. కాబట్టి లగ్నాధిపతికి లేదా సప్తమాధిపతికి శుక్రుని యుతి ప్రశ్న ఫలిస్తుందని తెలుపుతుంది.

యుతి: పరస్పర దృష్టి, పరివర్తన అనగా ఒకరి రాశిలో మరొకరు ఉండుట, ఒకే రాశిలో కలసి ఉండుట, నక్షత్ర పరివర్తన అనగా ఒకరి నక్షత్రంలో మరొకరు ఉండుట.

9. శుభగ్రహాలు 1,2,3,5,7,10,11 లో ఉంటే పని అవుతుంది. ఇటువంటి సందర్భాలలో లగ్నం శీర్షోదయరాశి లేదా పురుషరాశి అయితే ఖచ్చితంగా పని అవుతుంది.

10. చంద్రుడు చరరాశిలో లేదా 3,6,10,11 స్థానాల్లో ఉంటే పని అవుతుంది. చంద్రుడు 12 లో ఉంటే పనికాదు.

ప్రశ్నచక్రం - వక్రగ్రహాల పాత్ర

1. ప్రశ్నచక్రంలో ఏ భావంలో వక్రగ్రహం ఉంటే ఆ భావానికి సంబంధించిన కారకత్వాలు లేదా విషయాలలో తీవ్ర ప్రతికూలత, అడ్డంకులు ఎదురయ్యి అశుభాన్ని సూచిస్తాయి.

ఉదా:

	ప్రశ్న చక్రం		
బుధ(వ)		లగ్నం	

పైన 3లో బుధుడు వక్ర గతిలో ఉన్నాడు. తృతీయం సోదరులు, సహకారం, దగ్గర ప్రయాణాలు, చర్చలు, పరాక్రమం సూచిస్తుంది. కాబట్టి ఆయా విషయాలన్నింటిలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి. ఆ బుధుడు వక్రగతి నుండి ఋజుగతిలోకి వచ్చినాక ఆ తృతీయానికి సంబంధించిన సమస్య పరిష్కారం అవుతుంది.

2. వక్రించిన శుభగ్రహాలు 6,8,12 భావాలకు అధిపతులయితే ప్రశ్నఫలించదు. వక్రించిన గ్రహం అధిక బలం కలిగి ఉంటుంది. కాబట్టి 6,8,12లో ఒక ఆధిపత్యం పొంది వక్రించిన గ్రహం మరింత పాపి అవుతుంది. అందువలన ఫలితం ఉండదు.

ఉదా:

గురు(వ)	ప్రశ్న చక్రం		
బుధ(వ)		లగ్నం	

పైన గురువు షష్ఠాధిపతి, బుధుడు వ్యయాధిపతి. ఈ ఆధిపత్య పాపులు వక్రించటం వ్యతిరేక ఫలితాలను ఇస్తుంది.

3. సహజ పాపులు 6,8,12 భావాలకు అధిపతులై వక్రించితే ప్రశ్న ఫలించదు. అనగా 6,8,12 భావాల అధిపతులు శుభులయినా, పాపులయినా ప్రశ్న ఫలించదు.

పృచ్ఛకుడు ఏ ప్రశ్న అడుగుతాడు: పృచ్ఛకుడు ఏ ప్రశ్న అడగడానికి వచ్చాడు అనేది కూడా దైవజ్ఞుడు చెప్పగలడు. పృచ్ఛకుడు వచ్చిన సమయానికి జాతకచక్రం వెయ్యాలి. లగ్నం, లగ్నాధిపతులను పరిశీలిస్తే పృచ్ఛకుని ప్రశ్న అర్థం అవుతుంది. ఇందుకోసం 12 భావాల కారకత్వాలు తెలిసి వుండాలి. ప్రశ్న చక్రంలో లగ్నాధిపతి ఏ భావంలో ఉంటే ఆ భావానికి సంబంధించిన ప్రశ్న లేదా సమస్యతో పృచ్ఛకుడు వచ్చాడని గ్రహించాలి.

ఉదా:

	లగ్నం		
	ప్రశ్న చక్రం		కుజు

పై ఉదాహరణలో ప్రశ్నలగ్నం మేషం అయినది. లగ్నాధిపతి కుజుడు 4లో నీచలో ఉన్నాడు. ఈ కుజుడు నీచలో ఉండటం అనారోగ్యానికి సూచన. చతుర్థం అనేది స్థిరాస్తులు గృహం, వాహనం, సుఖములను సూచిస్తుంది కాబట్టి పై విషయాలలో ఒకటి ప్రశ్న అవుతుంది. అదే లగ్నాధిపతి 2లో ఉంటే ధనం లేదా కుటుంబం గురించి ప్రశ్నిస్తాడు. 5లో ఉంటే సంతానం గురించి ప్రశ్నిస్తాడు. 6లో ఉంటే శత్రువులు లేదా కోర్టు సమస్యల గురించి ప్రశ్నిస్తాడు. 7లో వివాహం గురించి ప్రశ్నిస్తాడు. 9లో ఉంటే తండ్రి, దూర, విదేశీ ప్రయాణముల గురించి ప్రశ్నిస్తాడు. 10లో ఉంటే వృత్తిని గురించి ప్రశ్నిస్తాడు. ఈ విధంగా లగ్నాధిపతి స్థితిని బట్టి ప్రశ్నను ఊహించాలి.

10 వృత్తి స్థానం కాబట్టి ఉద్యోగం లేదా ప్రమోషన్ అనగా వృత్తి సంబంధ ప్రశ్న వేస్తాడు. పై ఉదాహరణలో కుజునికి దశమం ఉచ్చకాబట్టి, లగ్నం చరరాశి కాబట్టి ఖచ్చితంగా పనవుతుంది. నవాంశలగ్నాధిపతిని బట్టి ఎన్ని రోజులలో ఫలితం వస్తుందో చెప్పి పంపించాలి. లగ్నాధిపతి 11లో వుంటే ఆదాయం, పెద్ద సోదరుడు లేదా సోదరి లేదా అత్తమామలు ఈ భావకారకత్వాలు కాబట్టి ప్రశ్న వాటికి సంబంధించి వుంటుంది.

12 హాస్పటల్, శయ్యా సౌఖ్యం, అమిత ఖర్చు, శ్రమలను సుచిస్తుంది కాబట్టి లగ్నాధిపతి 12లో వుంటే ప్రశ్న ఈ కారకత్వాలకు సంబంధించి వుంటుంది. కాబట్టి ద్వాదశ భావకారకత్వాలు తెలిస్తే అడగబోయే ప్రశ్న తెలుస్తుంది. పై విధంగా పృచ్ఛకుని సమస్య అతను అడగకముందే దైవజ్ఞుడు అతనికి చెప్పవచ్చు.

యిప్పుడు ఉద్యోగప్రశ్నతో వివిధ రకాల ప్రశ్నలకు ఎలా సమాధానం చెప్పాలో ఫలితం పరిశీలన చేద్దాం.

చంద్రుడు : ప్రశ్న చక్రంలో గానీ, మామూలు జాతకంలో గానీ చంద్రునికి అపరిమిత విలువ ప్రాధాన్యత వుంటాయి. ప్రశ్న, మామూలు జాతకాలలోను చంద్రుడు లగ్నాధిపతితో సమానమే. కాబట్టి చంద్రుడు (పూర్ణచంద్రుడయ్యి) 3,6,10,11 (ఉపచయాలలో) వున్నా స్వస్థానం, ఉచ్ఛలలో వున్నా చంద్రుని వలన పని అవుతుందని అర్థం. లగ్నం చరరాశి లేదా శీర్షోదయంఅయినట్లయితే ఉద్యోగ ప్రశ్న ఫలిస్తుంది. లగ్నాధిపతిని కూడా గమనించాలి.

చంద్రుడు, లగ్నాధిపతి ఎప్పుడు బలవంతులు?

ఎ) చంద్రుడు,లగ్నాధిపతి ఉపచయాలలో బలవంతులు

బి) అవి స్వస్థాన ఉచ్ఛ మిత్రక్షేత్రాలైతే మరింత బలవంతులు

సి) పై 2 లక్షణాలతో పాటు శుక్లపక్షచంద్రుడైతే మరింత బలవంతుడు లగ్నాధిపతి 8, 12 స్థానంలో తప్ప .అన్ని స్థానాలలోను బలవంతుడే 8, 12 కాక మిగిలినవన్నీ ఉపచయాలు. కేంద్రకోణాలు అవుతాయి కాబట్టి ఆ స్థానాలన్నింటా లగ్నాధిపతి బలవంతుడే (నీచక్షేత్రం తప్ప).

ఉద్యోగ ప్రశ్న :

1) మొదటి దశ: ఏ ప్రశ్నకయినా పురుషరాశి లేదా శీర్షోదయరాశి లగ్నం అయితే సగం ప్రశ్న ఫలించినట్లయితే. ఆపైన 50% గ్రహస్థితిని పరిశీలించాలి.

2)రెండవ దశ: ప్రశ్న లగ్నాధిపతికి, కార్యాధిపతికి సత్సంబంధం ఏర్పడితే ఉద్యోగం ఖచ్చితంగా లభిస్తుంది. ఉద్యోగ ప్రశ్నలో వృత్తిని సూచించే కార్యాధిపతి దశమాధిపతి అవుతాడు. రవి లగ్న దశమాలకు కారకుడు. రవి, కుజ, గురు గ్రహాలు రాజ గ్రహాలు.

ఎ) లగ్నాధిపతి, దశమాధిపతుల సంయోగం లేదా పరివర్తన (ఒకరిరాశిలో మరొకరుండుట) లేదా దృష్టి, లేదా ఒకరినక్షత్రంలో మరొకరువుండుట) నక్షత్రపరివర్తన వలన ఉద్యోగం ఖచ్చితంగా లభిస్తుంది.

బి) లగ్నాధిపతి, దశమాధిపతులకు రవితో సంయోగం లేదా దృష్టి వలన ఖచ్చితంగా ఉద్యోగం లభిస్తుంది.

సి) రాజగ్రహాలైన రవి, కుజ, గురులు దశమాన్ని చూసినా, దశమంలో వున్నా, దశమాధిపతిలో యుతి పొందినా ఉద్యోగం వస్తుంది.

డి)(చంద్రునికి, లగ్నాధి పతికి సమాన ప్రాధాన్యత కలదు) చంద్రుడు గానీ, లగ్నాధిపతిగానీ 9,10,11 భావాలలో వున్నా లేదా 9,10,11 భావాధిపతులతో యుతి ఏర్పడినా త్వరలో ఉద్యోగం లభిస్తుంది.

ఉద్యోగం లభించే దిక్కు: కేంద్రాలలో ఏ గ్రహం ఉచ్ఛ లేదా దిగ్బలం పొందిందో ఆగ్రహం సూచించు దిక్కులో ఉద్యోగం లభిస్తుంది. గ్రహాలకు దిక్కులు 22వ పేజిలో చూడండి.

గురువు లగ్నంలో దిగ్బలం పొందుతాడు కాబట్టి లగ్నంలో గురువుంటే ఈశాన్యం దిక్కులో ఉద్యోగం లభిస్తుంది.

కేంద్రాలలో గ్రహాలు లేనప్పుడు లగ్నం సూచించే దిక్కులో ఉద్యోగంలభిస్తుంది.

(చూడుము లగ్నాలకు దిక్కులు 22వ పేజి చూడండి)

ఉద్యోగంలో మార్పు తో ఉద్యోగం :

1) పృచ్ఛకుడు అడిగిన సమయానికి లేదా ప్రశ్నచక్రం వేసిన సమయానికి లగ్నాధిపతి 6లో వుంటే ఉద్యోగం చేస్తున్నవాడే కానీ మరొక ఉద్యోగం గురించి ప్రశ్నించడానికి వచ్చాడని అర్థం.

2) 3 దగ్గరిప్రయాణాలు, 9 దూరప్రయాణాలు, 7లో సమాజంలో వృత్తి ద్వారా ఏర్పడు సంబంధాలున్నాయి. కాబట్టి తృతియ, సప్తమాధి పతులయుతి వలన ఉద్యోగంలో మార్పును సూచిస్తుంది. 3) లగ్నాధిపతి చరరాశిలో వుంటే కొత్త ఉద్యోగం లభిస్తుంది.

4) తృతీయ లేదా షష్ఠాధిపతి 10, లేదా 11లో వుంటే ఉద్యోగం లభిస్తుంది.

5) సప్తమాధిపతి స్వస్థానం లేదా ఉచ్ఛస్థితి లేదా కేంద్రకోణాల స్థితి వలన కొత్త ఉద్యోగం లభిస్తుంది.

రాజకీయ ప్రశ్న: రాజకీయనాయకులకు ఎన్నికలలో పోటీ చేయడం, గెలవడం, ఎమ్.ఎల్.ఏ లేదా ఎమ్.పి లేదా మంత్రి అవడం మొ॥ అన్నీ రాజకీయ ఉద్యోగమే. రాజకీయనాయకుడు అడిగిన ప్రశ్నకు పరిశీలించవలసిన పద్ధతి.

1) నవమ, దశమ, అధిపతులు బలంగావున్నా కలసి వున్నా అభ్యర్థి గెలుస్తాడు, పదవి పొందుతాడు. ఈ 9, 10 అధిపతులలో ఎవ్వరూ తన నీచస్థానంలో వుండరాదు.

2) రవి చంద్రులు స్వస్థానం లేదా ఉచ్ఛలో వుండాలి. లేదా దిగ్బలం పొందివుండాలి (రవికి 10, చంద్రునికి 4 దిగ్బలస్థానాలు).

3) చంద్రుడు స్వస్థానం లేదా ఉచ్ఛలో వుండాలి. ఆ స్థానం 8, 12 కారాదు. అటువంటి పరిస్థితిలో అభ్యర్థి గెలుస్తాడు.

4) ఫలకాలం: ఉద్యోగం లేదా రాజకీయ నాయకునికి ప్రశ్నలగ్న నవాంశ చక్రం లగ్నాధిపతి ఫలకాలం నిర్ణయిస్తాడు. (ఫలకాలం కొరకు చూడుము 11వ పేజి).

గ్రహాల కారకత్వాలు : 7 గ్రహాలకు భావాల మీద కారకత్వ అధిపత్యాలు యిలావున్నాయి.

1. లగ్నంలేదా తనుభావం	- రవి
2. ద్వితీయం	- గురువు
3. తృతీయం	- కుజుడు
4. చతుర్థం	- చంద్రుడు (తల్లి)
	- బుధుడు (విద్య)
5. పంచమం (సంతానం)	- గురుడు
6. షష్ఠం	- కుజ, శని
7. సప్తమం	- శుక్రుడు
8. అష్టమం (ఆయుష్షు)	- శని
9. నవమం (పుణ్యం)	- గురుడు
10. వృత్తి	- రవి, శని
11. లాభభావం	- గురువు
12. వ్యయం	- శని

మీనం ఉత్తరం	మేషం తూర్పు	వృషభం దక్షిణం	మిథునం పడమర
కుంభం పడమర			కర్కాటకం ఉత్తరం
మకరం దక్షిణం			సింహం తూర్పు
ధనస్సు తూర్పు	వృశ్చికం ఉత్తరం	తుల పడమర	కన్య దక్షిణం

అలాగే ఇంటికి సహజంగా వుండే దిక్కులే వరుసగా ఇందులో వుంటాయి. అవి వరుసగా 1తూర్పు, 2దక్షిణం, 3 పడమర, 4 ఉత్తరం. కేంద్రాలలో గ్రహాలు లేనప్పుడు వీటిలో ఏది లగ్నమైతే, అదే దిక్కుగా నిర్ణయింపబడుతుంది.

తూర్పు - మేషం, సింహం, ధనస్సు

దక్షిణం - వృషభం, కన్య, మకరం

పడమర - మిథునం, తుల, కుంభం

ఉత్తరం - కర్కాటకం, వృశ్చికం, మీనం

7 గ్రహాలు సూచించే దిక్కులు :

రవి - తూర్పు

చంద్ర - వాయువ్యం

కుజ - దక్షిణం

గురువు - ఈశాన్యం

శుక్ర - దక్షిణ ఆగ్నేయం

శని - పడమర

బుధుడు - ఉత్తరం

కేంద్రాలలో వున్న పై గ్రహాలు ఆయా దిక్కులను సూచిస్తాయి.

గ్రహాలకు దిగ్బలాలు : లగ్నంలో గురువు, బుధుడు దిగ్బలం పొందుతారు. లగ్నం తూర్పుదిక్కును సప్తమం -పడమర దిక్కును సూచిస్తుంది. కాబట్టి 7లో శని దిగ్బలం పొందుతాడు.

దశమం-దక్షిణం - రవికుజులు దక్షిణ దిక్కులో దిగ్బలం పొందుతారు. చతుర్థం -ఉత్తరం కాబట్టి 4లో చంద్ర శుక్రులు దిగ్బలం పొందుతారు. దిగ్బలం పొందిన గ్రహం ఉచ్చపొందిన గ్రహంతో సమానం.

ఉద్యోగంలో ప్రమోషన్: పృచ్ఛకుడు తానున్న ఉద్యోగంలో ప్రమోషన్ గురించి ప్రశ్న అడిగినపుడు పరిశీలించవలసిన పద్ధతి.

1) లగ్నాధిపతి, చంద్రుడు; దశమమాధిపతి ఈ ముగ్గురూ చరరాశులలో వుంటే ప్రమోషన్ లభిస్తుంది.

2) లగ్నాధిపతి, చంద్రుడు, దశమాధిపతి , దశమాధిపతి ఈ ముగ్గురూ స్థిర రాశిలో వుంటే ప్రమోషన్ లభించదు.

3) లగ్నాధిపతి, చంద్రుడు, దశమాధిపతి ద్విస్వభావ రాశులలో వుంటే బాగా అలస్యంగా ప్రమోషన్ లభిస్తుంది.

4) లగ్నాధిపతికి, తృతీయధిపతికి యుతి ఏర్పడితే (తృతీయం-దగ్గర ప్రయాణం) దగ్గరిలో గల ఊరికి -టాన్స్ఫర్ అవుతుంది.

5) లగ్నాధిపతికి నవమస్థానాధిపతిలో సంభంధం ఏర్పడితే (నవమాధిపతి దూర ప్రయాణం, లేదా విదేశీ ప్రయాణం) దూర ప్రదేశానికి ట్రాన్స్ఫర్ అవుతుంది.

6) దశమాధిపతి ఉచ్ఛలో వున్నా, స్వస్థానంలో వున్నా దిగ్బలంపొందినా ప్రమోషతో ట్రాన్స్ఫర్ లభిస్తుంది.

7) లగ్న, దశమాధిపతులు కలిసిలగ్నంలో వుంటే – ఉన్న ఊరిలోనే యింకోచోటకు ట్రాన్స్‌ఫర్ అవుతుంది.

8) లగ్న దశమాధిపతులు కలసి దశమంలో వుంటే ఉన్న ఊరిలోనే యింకోచోటకు ట్రాన్స్‌ఫర్ అవుతుంది

9) లగ్నాధిపతి వక్రించి 3 లేదా 9 అదిపతిలో యుతి ఏర్పడితే ఉద్యోగంలో మార్పు అని గ్రహించాలి.

2. విదేశీ ఉద్యోగ ప్రశ్న:

1. ప్రశ్న లగ్నం చరరాశి అయితే విదేశీ ఉద్యోగం లభిస్తుంది. ప్రశ్న లగ్నం స్థిరరాశి అయితే విదేశీ ఉద్యోగం ఫలించదు.

2. ప్రశ్నలగ్నం చరరాశి అయ్యి అందులో రవి, శని, బుధ, గురు, శుక్రలలో ఒకరుంటే విదేశీ యోగం వేగంగా ఫలిస్తుంది. ప్రశ్నలగ్నం స్థిరరాశి అయ్యి అందులో రవి, శని, బుధ, గురు, శుక్రలలో ఒకరుంటే విదేశీ ప్రశ్న ఫలించదు.

3. ప్రశ్నలగ్నం చరరాశి అయ్యి లగ్నంలో శని, బుధ, గురు, శుక్రులలో ఒకరుండి వక్రిస్తే విదేశీయోగం ఫలించదు.

4. ప్రశ్నలగ్నం చరరాశి అయ్యి 11లో రవి, బుధ, గురు, శుక్రులలో ఒకరుంటే విదేశీ ఉద్యోగ ప్రశ్న ఫలిస్తుంది.

5. ప్రశ్నలగ్నానికి 12లో రవి, బుధ, గురు, శుక్రులలో ఒకరుంటే విదేశీ యోగం ఫలించదు.

6. ప్రశ్నలగ్నం చరరాశి అయ్యి 5,6,9 లలో ఒక పాపి విదేశీయోగం ఫలిస్తుంది (కుజ, శని, రాహు, రవి పాపులు)

7. ప్రశ్నలగ్నం స్థిరరాశి అయ్యి 5,6,9 లలో ఒక పాపి విదేశీ ప్రశ్న ఫలించదు.

8. **విదేశీ యోగ ఫలకాలం:** విదేశీ ప్రశ్న ఫలించిన సందర్భంలో ఆ ప్రశ్న చక్రం మొత్తంలో ఉచ్ఛపొందిన గ్రహ సంఖ్య విదేశీ గమన మాస సంఖ్య తెలుపుతుంది. రవి ఉచ్ఛపొందితే 1 నెల, చంద్రుడు ఉచ్ఛపొందితే 2 మాసములు, కుజుడు 9 మాసములు, గురువు 3 నెలలు, బుధుడు 5 నెల్లలు, శుక్రుడు 6 నెలలు, శని ఒక సంవత్సరం కాలంలో యోగం ఫలిస్తుంది.

3. **చోర ప్రశ్న (వస్తువు పోయినప్పుడు):**

వస్తువు కనిపించకపోయినా, పోయినా ద్రేక్కాణం ద్వారా వస్తువు ఉనికి తెలుసుకోవచ్చు. రాశి 30 డిగ్రీల ప్రమాణం కలిగి వుంటుంది. ద్రేక్కాణము 10^0 ప్రమాణం కలిగి వుంటుంది అనగా ఒక భావం 30^0 డిగ్రీలు వుంటుంది కాబట్టి ఒక్కొక్క భావానికి లేదా రాశికి 3 ద్రేక్కాణాలు వుంటాయి. లగ్నంలో 3 ద్రేక్కాణాలుంటాయి. 12 భావాలకు కలిపి 12×3=36 ద్రేక్కాణాలు వుంటాయి.

ద్రేక్కాణం ద్వారా పోయిన వస్తు స్థాన నిర్ణయం:

మొదటి ద్రేక్కాణం: ప్రశ్నలగ్న స్ఫుటం మొదటి 10డిగ్రీలలో వుంటే అది ప్రథమ ద్రేక్కాణం అవుతుంది. లగ్నం ప్రథమ ద్రేక్కాణంలో వుంటే వస్తువు పడిపోయింది, మరచిపోయారు. ఆ వస్తువు యింట్లోనే వుంటుంది.

ద్వితీయ ద్రేక్కాణం: లగ్న స్ఫుటం 11 నుంచి 20 డిగ్రీల మధ్యలో వుంటే లగ్నం రెండవ ద్రేక్కాణంలో వుంటుంది. ప్రశ్నలగ్న స్ఫుటం 2వ ద్రేక్కాణంలో వుంటే యింట్లోనే వుండి కన్పించడంలేదు.

తృతీయ ద్రేక్కాణం: లగ్న స్ఫుటం 21 డిగ్రీల నుండి 30 డిగ్రీల లోపు వుంటే లగ్నం తృతీయ ద్రేక్కాణంలో వుంటుంది. ప్రశ్నలగ్నం 3వ

ద్రేక్కాణంలో వుంటే వస్తువు దొంగతనానికి గురి అయ్యి యిల్లు దాటి పోయింది.

పోయిన వస్తువు యొక్క దిక్కు నిర్ణయం:
లగ్నాత్తు కేంద్రాలలో వున్న బలమైన గ్రహం యొక్క దిక్కులో పోయిన వస్తువు వుంటుంది. కేంద్రాలలో గ్రహాలు లేనప్పుడు లగ్నరాశి దిక్కు పోయిన వస్తువు దిక్కు అవుతుంది.

(కేంద్రాలలో గల గ్రహం లేదా లగ్నరాశి దిక్కు కోసం 22,పేజీలు చూడుము)
లగ్నం 1,2 ద్రేక్కాణాలలో వుంటే కేంద్రాలలో గల గ్రహం దిక్కులో లేదా లగ్నం రాశి దిక్కులో వస్తువు వుంటుంది. ఇంట్లోని ప్రదేశాలపై గ్రహాల ఆధిపత్యం ఇలా వుంది. 1) రవి - బెడ్‌రూమ్ 2) చంద్రుడు -జలసమీపప్రదేశం 3) కుజ- అగ్ని సమీప ప్రదేశం (కిచెన్) 4) బుధుడు - డ్రాయింగ్‌రూమ్ 5) గురువు -దేవుని గది
శుక్రుడు- క్రీడా గృహం. శని - ఇంట్లోని మలిన ప్రదేశాలు.
చోరప్రశ్న: ప్రశ్నలగ్నం పృచ్ఛకుని (పశ్నించే వ్యక్తిని), చతుర్థం పోయిన వస్తువును సప్తమం దొంగను, దశమం పోలీసును తెలుపుతుంది.

దొంగ నిర్ణయం : ప్రశ్నలగ్నం చరరాశి అయితే బయటి వ్యక్తి దొంగ లగ్నం స్థిరరాశి, నవాంశలగ్నం స్థిరరాశి అనగా రెండూ స్థిర రాశులు అయితే ఇంట్లోని వ్యక్తి దొంగ. ప్రశ్నలగ్నంలో ద్విస్వభావరాశి లగ్నం అయితే ఇంటికి తరుచుగా వచ్చేవ్యక్తి దొంగ.

ప్రశ్న లగ్నాన్ని రవి, చంద్రులిద్దరూ చూస్తుంటే ఇంటిలోని వ్యక్తి దొంగ. ప్రశ్నలగ్నాన్ని రవి, చంద్రులిద్దరిలో ఒకరే చూస్తుంటే ఇంటి పరిసరాల్లో వుండే వ్యక్తి దొంగవుతాడు.
లగ్నాధిపతి, సప్తమాధిపతి ఇద్దరూ ప్రశ్నలగ్నంలో వుంటే కుటుంబంలోని

వ్యక్తి దొంగ.

శుక్ర, చంద్రులిద్దరూ సప్తమంలో వున్నా, సప్తమాన్ని చూస్తున్నా ఆ వ్యక్తి దొంగతనాన్ని మొదటిసారిగా చేస్తున్నాడు.

దొంగ వయసు నిర్ణయము : సప్తమాధిపతి దొంగను సూచిస్తాడు. ఎందుకంటే లగ్నానికి ఎదురుగా వున్నా ప్రత్యర్థి సప్తమాధిపతి కాబట్టి ఆ వ్యక్తికి దొంగతనం రూపంలో ప్రత్యర్థి సప్తమాధిపతి అవుతాడు.

రవి సప్తమాధిపతి అయితే	– వయసు మీరిన వ్యక్తి
చంద్రుడు సప్తమాధిపతి అయితే	– యువకుడు, తెలివిగలవాడు, తిరుగుబోతు
కుజుడు సప్తమాధిపతి అయితే	– యువకుడు లేక సోదరుడు
బుధుడు సప్తమాధిపతి అయితే	– స్నేహితుడు, యువకుడు
గురువు సప్తమాధిపతి అయితే	– మధ్యవయస్కుడు
శుక్రుడు సప్తమాధిపతి అయితే	– స్త్రీ దొంగ అవుతుంది
శని సప్తమాధిపతి అయితే	– ఇంట్లో పనిచేస్తున్న ముసలి వ్యక్తి (శని శ్రామికుడు)

దొంగ వుంటున్న ప్రదేశ నిర్ణయం: సప్తమాధిపతి కేంద్రాలలో వుంటే దొంగ అదేప్రదేశంలో వుంటాడు.

సప్తమాధిపతి (3 దగ్గర ప్రయాణాలు, 9 దూర(పయాణాలు)

3, లేక 9లో వుంటే దొంగ ఆ వూరు వదిలి వెళ్ళిపోయాడు.

దొంగ ధరించిన దుస్తుల రంగు నిర్ణయం : సప్తమాధిపతి సూచించు రంగు దొంగ ధరించిన దుస్తుల రంగు అవుతుంది.

రవి – కాషాయం, చంద్రుడు – తెలుపు బట్టలు లేదా కొత్త బట్టలు కుజుడు – ఎరుపు రంగు దుస్తులు బుధుడు – ఆకుపచ్చని రంగు,

మురికి బట్టలు

గురుడు - పసుపురంగు, పవిత్రమైన లేదా శుభ్రమైన బట్టలు

శుక్రుడు - ఆకర్షణీయమైన, ఖరీదైన దుస్తులు

శని - నల్లని వస్త్రాలు, చిరిగిన వస్త్రాలు, శనగపిండి రంగు దుస్తులు ముదురు నీలం రంగు దుస్తులు

దొంగ - స్త్రీ, పురుషలింగనిర్ణయం

సప్తమాధిపతి - రవి, కుజ, గురులలో ఒకరైతే - ఇవి పురుష గ్రహాలు కాబట్టి పురుషుడు దొంగ అవుతాడు.

సప్తమాధిపతి - చంద్ర, శుక్రులలో ఒకరైతే - ఇవి స్త్రీ గ్రహాలు కాబట్టి స్త్రీ దొంగ అవుతుంది. సప్తమాధిపతి

7లో రాహువుంటే స్త్రీ దొంగ అవుతుంది. బుధ స్త్రీ

పోయిన వస్తువు లభించే యోగములు : లగ్నం-వస్తువు పోగొట్టుకున్న వ్యక్తి -చతుర్థం పోయిన వస్తువు -- సప్తమం దొంగ - 10 పోలీస్ స్టేషన్.

1) ద్వితీయం ధనం లేదా విలువైన వస్తువులను నిల్వ చేసే స్థానం, ద్వితీయం కుటుంబస్థానం కూడా. కాబట్టి ప్రశ్నచక్రంలో ద్వితీయాధిపతి ద్వితీయంలో గానీ, చతుర్థంలో గానీ వుంటే పోయిన వస్తువు ఖచ్చితంగా లభిస్తుంది.

అష్టమాధిపతికి, దశమానికి యుతి ఏర్పడితే పోలీసులవలన దొంగకు లాభం (సప్తమం, దొంగ, అష్టమం సప్తమానికి ద్వితీయం అనగా దొంగకు ధన స్థానం లేదా లాభం చేసే స్థానం. 8, 10 అధిపతుల యుతి దొంగకు లాభం చేకూరుస్తుంది)

అష్టమం - దొంగ యొక్క ద్రవ్యం. అష్టమాధిపతి లగ్నంలో వుంటే

దొంగసొమ్ము లేదా వస్తువు యజమానికి లభించి తీరుతుంది.

3) 2,4,9,11 స్థానాధిపతులకు సంబంధం ఏర్పడితే పోయిన వస్తువు లభిస్తుంది.

4) లగ్న సప్తమాధిపతుల పరివర్తన జరిగితే వస్తువు లభిస్తుంది. 5) చంద్రునికి గానీ లేదా గురువుకి గానీ అష్టమాధిపత్యం లభిస్తే వస్తువు లభిస్తుంది.

పోయిన వస్తువు లభించని యోగములు:

1) కుజుడు 7 లేదా 8 లో వుంటే పోయిన వస్తువు దొరకదు.

2) సప్తమాధిపతి వక్రించితే పోయిన వస్తువు దొరకదు.

3) అష్టమాధిపతి 7 లేదా 8 లో వుంటే పోయిన వస్తువు లభించదు.

4) 1 లో రవి 7 లో చంద్రుడు వుంటే పోయిన వస్తువు లభించదు.

5) లగ్నాధిపతికి లగ్నంలేదా ద్వితీయంతో సంబంధం ఏర్పడకపోతే వస్తువు దొరకదు.

వివాహ ప్రశ్న:

లగ్నాధిపతికి సప్తమాధిపతితో యుతి ఏర్పడితే ఆ వచ్చిన సంబంధం కుదురుతుంది. (యుతి = ఒక రాశిలో కలసి వుండుట, పరస్పర దృష్టి, ఒకరి రాశిలో మరొకరుండుట. లేదా నక్షత్ర పరివర్తన)

ఉదా:

		లగ్నం కుజ,శుక్ర	
	ప్రశ్న చక్రం		

ప్రశ్న లగ్నం :

1) యిక్కడ ఇది వృషభలగ్నం లగ్నాధిపతి శుక్రుడు, సప్తమాధిపతి కుజుడు లగ్నంలో కలిసివున్నారు. ఇలా వున్నప్పుడు సంబంధం కుదురుతుంది.

2) 3లో సప్తమాధిపతి 9 లో లగ్నాధిపతి వుండి పరస్పర దృష్టి ఏర్పడితే సంబంధం కుదురుతుంది.

3) ప్రశ్నచక్రంలో లగ్న, సప్తమాధిపతులు ఎక్కడైనా కలసి వుంటే సంభంధం కుదురుతుంది.

4) పరివర్తన - వృషభంలో కుజుడు మేషంలో శుక్రుడుంటే సంబంధం కుదురుతుంది.

5) నక్షత్ర పరివర్తన - పుబ్బలో కుజుడు మృగశిరలో శుక్రుడు పుబ్బ - శుక్ర నక్షత్రం, మృగశిర - కుజ నక్షత్రం

6) లగ్న సప్తమాధిపతులు ఒకరికొకరు కోణంలో ఉంటే పెళి కుదురుతుంది.

పై 5 రకాల సంబంధాన్ని పంచప్రకార సంబందం అంటారు. లేదా యుతి అంటారు. యుతి అని ఎక్కడ వచ్చినా ఈ పంచప్రకార సంబంధం వర్తిస్తుంది.

పాఠకులు నక్షత్రాల గురించి వెతుక్కోకుండా నక్షత్రాలు. అధిపతులు యివ్వడమైనది.

నక్షత్రాలు:

1) అశ్విని	10)మఖ	19)మూల	కేతువు
2) భరణి	11)పుబ్బ	20) పూర్వాషాఢ	శుక్రుడు
3) కృత్తిక	12) ఉత్తర	21) ఉత్తరాషాఢ	రవి
4) రోహిణి	13) హస్త	22) శ్రవణం	చంద్రుడు

5) మృగశిర	14) చిత్త	23) ధనిష్ట	కుజుడు
6) ఆరుద్ర	15) స్వాతి	24) శతభిషం	రాహువు
7) పునర్వసు	16) విశాఖ	25) పూర్వాబాద్ర	గురువు
8) పుష్యమి	17) అనురాథ	26) ఉత్తరాబాద్ర	శని
9) అశ్లేష	18) జ్యేష్ఠ	27) రేవతి	బుధ

పై విధంగా 27 నక్షత్రాలకు అధిపతులు ఎదురుగా ఇవ్వబడినాయి.

2) కేంద్ర కోణాలలో శుభులుంటే వివాహం నిశ్చయం అవుతుంది

3) ప్రశ్న లగ్నాధిపతి ఉచ్ఛలో వుంటే వివాహం కుదురుతుంది.

4) ప్రశ్నలగ్న, సప్తమాధిపతి యుతి వివాహం కుదురుతుంది.

5) వివాహ కారకుడు శుక్రుడు లగ్నాధిపతి యుతి - వివాహం కుదురుతుంది.

6) శుక్రుడు 3,10,11లో వుంటే వివాహము కుదురుతుంది.

7) చంద్రుడు 2,7 లేదా 3,10,11 వుంటే గురు దృష్టివుంటే ధనవంతురాలుతో సంబంధం కుదురుతుంది. ప్రశ్న చక్రంలో చంద్రుడు చరరాశిలో వుండి శుక్రుని దృష్టి చంద్రుని మీద వుండి పాపులు కేంద్రాలలో (1,4,7,10 లో) వుంటే అత్యంత ధనికురాలతో వివాహం కుదురుతుంది.

వివాహంకాని యోగాలు: ఒక సంబంధం కుదురుతుందా లేదా అని ప్రశ్నించినప్పుడు

1) ప్రశ్న చక్రంలో అష్టమాధిపతి 7లో వుంటే సంబంధం కుదరదు.

2) అష్టమాదిపతి సప్తమాధిపతితో కలిసివుంటే సంబంధం కుదరదు

3) అష్టమాధిపతి శుక్రునితో కలిసి ఉంటే సంబంధం కుదరదు

4) శుక్రుడు కానీ చంద్రుడు గానీ 6లో వుంటే వివాహం కుదరదు.

నిర్ణయించిన సంబంధం చేసుకుంటే వైవాహిక జీవితం బాగుంటుందా?

ప్రశ్న చక్రంలో సప్తమాధిపతి (ఉపచయాలలో) 3,7,10,11లో వుంటే దాంపత్యం బాగుంటుంది.

ప్రశ్న చక్రంలో శుక్రుడు 3,7,10,11 లో వుంటే దాంపత్యం బాగుంటుంది.

ప్రశ్న –ప్రేమవివాహం : ప్రశ్న చక్రంలో క్రింది గ్రహస్థితులు ప్రేమవివాహాన్ని సూచిస్తాయి.

1) లగ్నాధిపతి, వ్యయాధిపతి పరివర్తన (ఒకరి రాశిలో ఒకరు పరస్పరం వుండుట)

2) లగ్నాధిపతి, సప్తమాధిపతి పరివర్తన

3) శుక్రుడు , చంద్రుడు స్వస్థానంలో లేదా ఉచ్ఛలో వుంటే ప్రెమ వివాహం అవుతుంది.

4) పంచామాధిపతి సప్తమాధిపతులకు యుతి

5) శుక్ర చంద్రుడు కలసి 2, 4, 7 , 8 12లో వుంటే ప్రేమ వివాహం అవుతుంది.

6) 2,5,7 అధిపతులకు యుతి ఏర్పడితే ప్రేమవివాహం జరుగుతుంది.

ప్రేమ వివాహాల గురించి జాతకాలలో వివరంగా పరిశీలించాలంటే నేను రాసిన ప్రేమ వివాహాలు – గ్రహస్థితి – వాస్తుకారణాలు అనే పుస్తకంలో జాతకం లేదా వాస్తు ఎలా వుంటే ప్రేమ వివాహం జరుగుతుందో వివరంగా వుంది చదవగలరు.

విడాకులు యోగాలు :

1) ప్రశ్న చక్రంలో 6, 7, 8 అధిపతులు కలిసి వుంటే కోర్టు ద్వారా విడాకులు అవుతుంది.

2) 6, 7 లేదా 7, 8 అధిపతులకు యుతి కలిగితే విడాకులు

అవుతుంది.

3) 7లో కుజుడు వున్నా, సప్తమాధిపతితో కుజుడు కలిసి వున్నా విడాకులు

4) లగ్న సప్తమాల్లో రాహుకేతువులు లేదా కేతు రాహువులుండి సప్తమాధిపతి 12లో వుంటే విడాకులు

5) లగ్న సప్తమాల్లో రాహుకేతువులు లేదా కేతు రాహువులుండి వ్యయాధిపతి 7లో వుంటే విడాకులు.

సంతాన ప్రశ్న:

సంతాన యోగములు:

1) పంచమాధిపతి శుభగ్రహాలతో కలసివున్నా, దృష్టి పొందినా సంతానం కలుగుతుంది.

2) ప్రశ్నలగ్నాధిపతి, పంచమాధిపతుల యుతి వలన సంతానం కలుగుతుంది.

3) పంచమాధిపతి పంచమంలో వుంటే సంతానం కలుగుతుంది.

4) పంచమాధిపతి లగ్నంలో ఉంటే సంతానం కలుగుతుంది

5) లగ్నాధిపతి లేదా చంద్రుడు 5లో ఉంటే సంతానం కలుగుతుంది

6) పంచమాధిపతి గురువుతో కలసి వున్నా, చూడబడినా సంతానం కలుగుతుంది.

7) గురువు 5లో వున్నా పంచమాన్ని చూసినా సంతానం కలుగుతుంది

గర్భం ధరించిన యోగములు : కొన్ని స్లార్లు పృచ్ఛకుడు సంతానం కలుగుతుందా లేదా అని ప్రశ్నించడానికి వచ్చే సమయానికి ఆ వ్యక్తి భార్య గర్భం ధరించివుంటుంది. ఈ విషయం పరీక్ష చేయించుకుంటేనే తెలుస్తుంది. అటువంటి యోగాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

1) ప్రశ్నలగ్నం స్థిరరాశి అయ్యుండి, స్థిరరాశులలో శుభులుంటే స్త్రీ గర్భం

ధరించింది.

2) ప్రశ్న చక్రంలో 5లో 11లో శుభులుంటే స్త్రీ గర్భం ధరించింది.

3) ప్రశ్నలగ్నంలో బుధుడుంటే స్త్రీ గర్భం ధరించింది.

4) ప్రశ్న చక్ర నవాంశ చక్రంలో రవి, చంద్ర, కుజ, శుక్రులు స్వస్థానాలలో వుంటే స్త్రీ గర్భం ధరించింది.

5) లగ్నాధిపతి చంద్రుడు 5లో కలసి వుంటే స్త్రీ గర్భం ధరించినది.

6) పంచమాదిపతి శీర్షోదయ రాశులలో వుంటే స్త్రీ గర్భం ధరించింది.

7) లగ్నమందుగానీ ఆరూఢలగ్నమందుకానీ రాహువుంటే స్త్రీ గర్భం ధరించింది.

8) శుక్ర, బుధ, కుజ, రవి, గ్రహాలు ఉపచయాలలో (3,6,10,11) వుండి గురువు మకరంలో (నీచ) తప్ప ఎక్కడ వున్నా త్వరలోనే సంతాన యోగం.

స్త్రీ, పురుషలింగ నిర్ధారణ:

1) ప్రశ్న చక్రంలో లగ్నంలో శనివుంటే స్త్రీ సంతానం

2) లగ్నం కాకుండా శని బేసి రాశులలో వుంటే – మగ సంతానం

3) లగ్నం కాకుండా శని సరి రాశులలో వుంటే స్త్రీసంతానం

4) లగ్నంనుండి 3, 9, 10, 11 లో రవి పురుషసంతానం

5) లగ్నం పురుష రాశి అయివుండి, పురుష ద్రేక్కాణమై , పురుష గ్రహం చూస్తే పురుషసంతానం.

6) ప్రశ్నలగ్నం స్త్రీరాశి అయి స్త్రీద్రేక్కాణమై స్త్రీ గ్రహం చూస్తే స్త్రీ సంతతి

పురుషరాశులు, స్త్రీరాశులకు 10 పేజి చూడండి.

ప్రతిరాశిలోని ద్రేక్కాణాలు : ఒకరాశికి 3 ద్రేక్కాణాలు ఒక్కొక్క ద్రేక్కాణం 10 డిగ్రీలు రాశి మొత్తం 30 డిగ్రీలు ప్రమాణం కలిగివుంటుంది. మొదటి ద్రేక్కాణం పురుష ద్రేక్కాణం.

రెండవ ద్రేక్కాణం – 11 నుండి 20 డిగ్రీలవరకు – నపుంసక ద్రేక్కాణం.

3 వ ద్రేక్కాణం –21 నుండి 30 డిగ్రీల వరకు – స్త్రీ ద్రేక్కాణం

స్త్రీగ్రహాలు : చంద్ర శుక్ర.

పురుష గ్రహాలు : కుజ, రవి, గురు

నపుంసక గ్రహాలు – శని, బుధ, రాహువు, కేతువు

7) 5లో గురువు ఉచ్ఛలో వుంటే స్త్రీ సంతానమే అధికంగా వుంటుంది.

8) పంచమాధిపతి పురుష నక్షత్రాలలో వుంటే పురుష సంతానం కలుగుతుంది.

9) 8 లో బుధ లేదా చంద్రుడు స్త్రీ సంతానం

10) లగ్న పంచమాధిపతులు బేసిరాశిలో వుంటే పురుష సంతానం

11) లగ్న పంచమాధిపతులు సరిరాశిలో వుంటే స్త్రీ సంతానం

పురుష నక్షత్రాలు 8: అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, శ్రవణం, అనూరాధ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర.

స్త్రీ నక్షత్రాలు 16: భరణి, కృత్తిక, రోహిణి, ఆరుద్ర , ఆశ్రేష, మఘ, పుబ్బ చిత్త , ఉత్తర, స్వాతి విశాఖ, జ్యేష్ఠ., పూర్వాషాఢ, ఉత్తరాషాడ, ధనిష్ఠ, రేవతి.

నపుంసక నక్షత్రాలు 3: శిశుభం, మూల వారుణ్య షండతారా ప్రకీర్తితా: శిశుభం అంటే మృగశిర, వారుణ్య అంటే శతభిషం. అనగా మృగశిర, మూల, శతభిషం నపుంసకనక్షత్రాలు.

కవలలు:

1) ప్రశ్నలగ్నం ద్విస్వభావ రాశి అయ్యి (మిథునం, కన్య, ధనస్సు, మీనం ద్విస్వభావరాశులు) శుభ గ్రహాలు అందుంటే కవలలు పుడతారు.

2) చంద్ర, కుజ, శుక్రులు ముగ్గురూ ప్రశ్న రాశి చక్రం లేదా నవాంశ చక్రంలో ద్విస్వభావ రాశుల్లో వుండి బుధునిచే చూడబడితే కవలలు పుడతారు.

సంతాన సంఖ్య :

1) ప్రశ్న చక్రంలో సంతాన భావం పంచమాన్ని ఎన్ని పురుష గ్రహాలు చూస్తుంటే కాల క్రమంలో అంతమంది మగపిల్లలు పుడతారు.

2) పంచమాన్ని ఎన్ని స్త్రీ గ్రహాలు చూస్తే అంతమంది స్త్రీ సంతానం కలుగుతారు.

గర్భ పాతం లేదా గర్భస్రావ యోగాలు:

1) ప్రశ్న చక్రంలో 8లో కుజుడుంటే గర్భస్రావం

2) ప్రశ్న చక్రంలో కుజ, శుక్రులకు యుతి ఏర్పడితే గర్భ స్రావం జరిగి తరువాత సంతానం కలుగుతుంది.

3) 8 లో రవి శుక్రులుండి 2, 8, 12లో పాపులుంటే మొదటి గర్భస్రావం జరిగి తరువాత సంతానం కలుగుతుంది

4) కుజుడు 4 వ దృష్టితో గురువును చూస్తే గర్భస్రావం.

శస్త్ర చికిత్స ద్వారా జననం :

ప్రశ్న చక్రంలో కుజుడు పంచమంలో వుంటే శస్త్ర చికిత్స జరుగును

ప్రశ్నచక్రంలో కుజుడు పంచమాన్ని చూస్తే గర్భస్రావం

ప్రశ్నచక్రంలో కుజుడు పంచమాధిపతితో కలిసి వుంటే శస్త్ర చికిత్స జరుగును.

ప్రశ్నచక్రంలో కుజుడు గురువుతో కలసి వుంటే శస్త్ర చికిత్స జరుగును.

దీర్ఘాయువు గల సంతతి : ప్రశ్నలగ్నంలో వ్యయాధిపతి స్వస్థానంలో లేదా ఉచ్ఛలో వుంటే సంతతికి దీర్ఘయుర్దాయం లభిస్తుంది.

ఆరోగ్యం ప్రశ్న: ఈ క్రింది విషయాలు తెలుసుకుంటే ఆరోగ్య ప్రశ్న లేదా రోగ ప్రశ్నను చాలా తేలికగా విశ్లేషించవచ్చును.

ఆరోగ్య ప్రశ్న కాబట్టి లగ్నం – డాక్టర్ (వైద్యుడు)
చతుర్ధం – చికత్స విధానం
సప్తమం – రోగ నిర్ధారణ విధానం
దశమం – రోగి

ప్రశ్న చక్రంలో లగ్నం బలహీనంగా వుంటే: లగ్నం బలహీనంగా వుంటే వైద్యునిలో లోపంగా గుర్తించాలి. వైద్యుని మార్చవలసి వుంటుంది.

చతుర్ధం: చతుర్ధం బలహీనంగా వుంటే (పాపగ్రహాలు, నీచగ్రహాలు, క్రూరగ్రహాలు 4లో వున్నా, 4ను చూసినా) చికిత్సలో లోపం జరుగుతున్నది.

సప్తమం: సప్తమం బలహీనం లేదా పాపగ్రహయుక్తం లేదా దృష్టి వుంటే రోగనిర్ధారణ క్రమంలో వ్యక్తుల లేదా యంత్రముల తప్పిదం వుంటుంది. రోగనిర్ధారణ తప్పుగా జరిగింది మరియు అసలు రోగ సమస్యను కనిపెట్టలేక పోయారు.

దశమం: దశమం బలహీనం, పాపగ్రహయుక్తం లేదా దృష్టి వుంటే వైద్యునికి, చికిత్స విధానానికి రోగి సహకారం లేదు అనగా మాత్రలు, మందులు సేవించకుండా సేవించానని చెప్పడం, తినకూడనివి తినేసి పథ్యం సరిగా పాటించాను గానీ రోగం తగ్గడం లేదని చెప్పడం జరుగుతుంది.

ఇక్కడ శరీర అంగాలు, వాటికి అధిపతి గ్రహాలు యిస్తున్నాను.

1) తల - కుజుడు, జననేంద్రియాలు - కుజుడు

2) ముఖం - శుక్రుడు, పొత్తికడుపు, మూత్రపిండాలు - శుక్రుడు

3) భుజాలు, చేతులు - బుధుడు, జీర్ణావయాల క్రింది భాగం, నరాలు - బుధుడు.

4) ఊపిరితిత్తులు, జీర్ణవ్యవస్థ పై భాగం - రక్తం - చంద్రుడు

5) గుండె, వీపు, వెన్నెముక - రవి

6) మోకాళ్ళు, పిక్కలు, మడమలు - శని

7) తొడలు, పాదాలు - గురువు

ఏ భాగానికి ఎవరు అధిపతులో తెలిసింది.

రోగనిర్ధారణ:

1) అష్టమంలో వున్న గ్రహసంబంధ శరీరావయవానికి రోగం వస్తుంది.

2) 8లో ఏ గ్రహం లేనపుడు 8ని చూస్తున్న గ్రహ సంబంధ శరీర అవయవానికి రోగం.

3) 8లో గ్రహం లేదు, ఏ గ్రహం 8ను చూడడం లేదు అటువంటప్పుడు అష్టమాధిపతి ఎవరైతే ఆ గ్రహ సంబంధ రోగం వస్తుంది.

ద్రేక్కాణం ద్వారా రోగనిర్ణయం: ప్రశ్న లగ్న స్ఫుటం ఏ ద్రేక్కాణమైతే ఆ ద్రేక్కాణాధిపతికి సంబంధించిన రోగం వుంటుంది. ప్రతి రాశిలోను 3 ద్రేక్కాణాలుంటాయని తెలుసుకున్నాం.

మొదటి ద్రేక్కాణం - లగ్నాధిపతి

రెండవ ద్రేక్కాణం - పంచమాధిపతి

మూడవ ద్రేక్కాణం - నవమాధిపతి అధిపతులుగా ఉంటారు.
ఉదాహరణకు ప్రశ్నలగ్నం కన్య 27 వ డిగ్రీ అయితే
కన్యలో మొదట ద్రేక్కాణాధిపతి - లగ్నాధిపతి కాబట్టి బుధుడు
కన్యలో రెండవ ద్రేక్కాణాధిపతి - పంచమాధిపతి కాబట్టి శని.
కన్యలో మూడవ ద్రేక్కాణాదిపతి - నవమాధిపతి కాబట్టి శుక్రుడు
లగ్నం మూడవ ద్రేక్కాణంలో పడింది కాబట్టి పై శుక్ర సంబంధ శరీర అవయవాలకు రోగం వస్తుంది.

ప్రశ్నలగ్నంలో చంద్రుడు వున్న నక్షత్రాధిపతికి సంబంధించిన రోగం వస్తుంది. ఉదాహరణకు చంద్రుడు ఉత్తర నక్షత్రంలో వుంటే
ఉత్తరకు రవి అధిపతి కాబట్టి రవి సంబంధిత శరీరావయవానికి రోగం వస్తుంది. రాహుకేతువులకు నక్షత్రాలు వున్నాయి కానీ రాశులు ఆధిపత్యం లేదు కాబట్టి రాహు, కేతువుల నక్షత్రాలు వచ్చినప్పుడు వారు ఏ రాశిలో వుంటే ఆ రాశ్యాధిపతి అవయవానికి రోగం వస్తుంది. ఉదాహరణకు ప్రశ్న లగ్నంలో రాహువు ధనుస్సులో వున్నాడు, (శతభిషం, స్వాతి, ఆరుద్ర, రాహు నక్షత్రాలు) నక్షత్రం రాహు నక్షత్రమైతే ధనుస్సు అధిపతి గురువు కాబట్టి గురు సంబంధిత అవయవానికి రోగం వస్తుంది. కేతువును కూడా అలాగే చూడాలి.

ప్రశ్న చక్రంలో వక్రగ్రహాల పాత్ర: రాహు కేతువులు ఎల్లప్పుడూ వక్రగతిలోనే వుంటారు. రవి, చంద్రులకు వక్రగతి లేనేలేదు. మిగతా గ్రహాలు అప్పుడప్పుడు వక్రిస్తుంటాయి. సాధారణంగా గ్రహాలు రవికి 6,7,8 రాసులలో సంచరించేప్పుడు మాత్రమే వక్రిస్తుంటాయి.

1) ప్రశ్న చక్రలగ్నంలో వక్రించిన గ్రహం లేదా రాహువు లేదా కేతువు వుంటే - వైద్యుని మార్చాలి.

2) ప్రశ్నచక్రంలో 4లో గానీ 7లో గానీ వక్రగ్రహం వుంటే రోగం ఆగి ఆగి తిరగ బెడుతూ వుంటుంది.

3) కర్కాటక రాశి ఓషధులను సూచిస్తుంది కాబట్టి కర్కాటకంలో వక్రగ్రహం వుంటే మందులు సరిగా వాడక పోవడం వలన రోగం తిరగ బెడుతుంది.

4) లగ్నంలో రాహువు లేదా కేతువుంటే రోగనిర్ధారణలో పొరపాట్లు జరిగి కేసు వింతగా మారిపోతుంది (రాహు, కేతు దానాలు తర్వాత మాత్రమే రోగ నిర్ధారణ కాగలదు)

రాహువు దోషానికి - మినుములు 1 కెజి - సోమవారం (దక్షిణతో సహా)

కేతు దోషానికి - ఉలవలు 1 కెజి - మంగళవారం ఇవ్వాలి (దక్షిణతో సహా 1/2 కెజి బెల్లం.

రోగం తగ్గేయోగములు:

1) చంద్రుడు ఉపచయాలలో (3,6,10,11) లో వుంటే రోగం తగ్గుతుంది.

2) చంద్రునికి ఉపచయాలలో శుభగ్రహాలుంటే రోగం తగ్గుతుంది.

3) చంద్రుడు శుభకర్తరీలో వుంటే రోగం తగ్గుతుంది.

ఉదా: చంద్రుడు 3లో వుంటే, 2లో గురువు, 4లో శుక్రుడు వుంటే అది శుభ కర్తరి) అదే చంద్రుడు పాప కర్తరిలో వుంటే రోగం తగ్గదు (ఉదా: 2లో రాహువు, 4లో శని వుండి 3లో చంద్రుడుంటే).

4) లగ్నంలో గల పూర్ణ చంద్రునికి గురుదృష్టివుంటే రోగం తగ్గుతుంది.

5) కేంద్ర కోణాలలో శభులుంటే రోగం తగ్గుతుంది.

6) 6,8 అధిపతులు పరివర్తనగా వుంటే రోగం తగ్గుతుంది.

7) లగ్నం చరరాశి లేదా శీర్షోదయ రాశి అయ్యి లగ్నాధిపతి ఉచ్ఛ, స్వస్థాన లేదా ఉపచయాలలో వుంటే రోగం తగ్గుతుంది.

8) 5,7,8 లో శుభులు రోగం తగ్గుతుంది.

రోగం తగ్గని యోగములు:

1) చంద్రుడు పాపకర్తరిలో వుంటే రోగం తగ్గదు.

2) ప్రశ్న లగ్నం స్థిరరాశి అయితే రోగం తగ్గదు పెరగదు.

3) 4,10 లో పాపులు (ఉదా: 4లో రాహువు 10లో కేతువు) రోగికి ప్రాణభయం, సంకటం.

4) 6 రోగం, 8 మరణం లగ్నాధిపతి 6 లేదా 8 లో వుంటే రోగికి ప్రాణభయం వుంటుంది.

5) లగ్నంలో 6, 8, 12 అధిపతులు ఉన్నా లగ్నాన్ని చూసినా రోగికి ప్రాణభయం వుంటుంది.

6) లగ్నంలో 6 లేదా 8 అధిపతులలో ఒకరుంటే దీర్ఘ రోగిగా వుండాల్సి వస్తుంది.

7) 1,7,8 లో పాపులుండి పాపులలో ఒకరు చంద్రుడ్ని చూస్తుంటే ప్రాణభయం వుంటుంది.

8) లగ్నం పృష్ఠోదయం రాశి అయ్యి చంద్రుడు 8లో ప్రాణభయం తప్పదు.

9) లగ్నం పృష్ఠోదయ రాశి అయ్యి కేంద్ర కోణాలలో పాపులు వుంటే ప్రాణభయం తప్పదు.

10) అష్టమాధిపతి నీచలో వున్నా లేదా శతృక్షేత్రంలో వున్నా లేదా రాహుకేతువులలో ఒకరితో యుతి పొందినా మతిభ్రమణం, మానసికరోగం లేదా పిచ్చి కలుగుతుంది.

11) అష్టమంలో పాపులుంటే మానసిక రోగం లేదా పిచ్చి

12) అష్టమాన్ని 2 లేదా 3 పాపగ్రహాలు చూస్తుంటే రోగం లేదా పిచ్చి

13) లగ్నాధిపతిని 6,8 అధిపతులు చూస్తుంటే రోగం దీర్ఘకాలం వేధిస్తుంది.

14) లగ్నాధిపతికి లేదా అష్టమాధిపతికి కుజునితో యుతి వుంటే శస్త్ర

చికిత్స తప్పదు.

15) లగ్నాధిపతి గానీ చంద్రుడు గానీ నీచలో వుంటే రోగం తగ్గక దీర్ఘకాలం వేధిస్తుంది.

నిధి ప్రశ్న

నిధి లేదా నగదు లభిస్తుందా లేదా అని ఎవరైనా ప్రశ్నించినపుడు అది నిధి ప్రశ్న అవుతుంది.

ధనం లేక నిధి:

1) అకస్మాత్తుగా లభించే ధనం ద్వితీయంలోను ద్వితీయాన్ని చూస్తున్న అష్టమరాశిలోను వుంది.

2) ప్రశ్న చక్రంలో ద్వితీయం శుక్ర క్షేత్రం అయ్యుండి అందులో శుక్రుడుండాలి - నిధి లేదా నగదు లభిస్తుంది.

3) ప్రశ్న చక్రంలో ద్వితీయం చంద్ర క్షేత్రమయ్యి చంద్రుడుంటే నిధి లభిస్తుంది.

4) ప్రశ్నచక్రంలో ద్వితీయాధిపతి ఉచ్చలో వుండి శుక్రుడు కేంద్ర కోణాలలో వుంటే నిధి లభిస్తుంది.

5) ప్రశ్నచక్రంలో ద్వితీయాధిపతి ఉచ్చలో ఉండి చంద్రుడు ఉచ్చలేదా స్వస్థానంలో వుంటే నిధి లభిస్తుంది.

6) ప్రశ్నచక్రంలో ద్వితీయాధిపతి స్వస్థానంలేక ఉచ్చలో వుండి చంద్రశుక్ర గ్రహాలు స్వస్థానాలు లేదా ఉచ్చలో వుంటే నిధి లేదా నగదు లభిస్తుంది.

7) 8లో అకస్మాత్తు ధనం, తల్లిదండ్రులు లేదా దూరపుబంధువులు పోవడం వలన వచ్చే ఎల్.ఐ.సి, వారసత్వపు ఆస్తులు, నగదు, వున్నాయి దీనిని మృతధనం అంటారు. ప్రశ్నచక్రంలో అష్టమాధిపతి అష్టమంలో వుండి

ద్వితీయాన్ని చూస్తుంటే మృతధనం లభిస్తుంది.

8) ప్రశ్నచక్రంలో అష్టమాధిపతి ఉచ్ఛలో వుండి 2,11 అధిపతులలో ఒకరిని చూసినా మృతధనం లభిస్తుంది.

9) లగ్నద్వితీయాధిపతులు కలిసి 1 లేదా 2 లేదా 11లో వుంటే నిధి లభిస్తుంది.

10) లగ్నద్వితీయాధిపతులు కలిసి 1,2 లేదా 11లో వుండినపుడు అష్టమాధిపతి వారిద్దర్నీ చూస్తుంటే మృత ధనం లభిస్తుంది.

స్థిరాస్తి ప్రశ్న: భూములు, వారసత్వ ఆస్తులు, గృహాస్తులు లభిస్తాయా లేదా అని పృచ్ఛకుడు ప్రశ్నించినపుడు ఈ విధంగా సమాధానం పరిశీలించాలి.

స్థిరాస్తి - చతుర్థం

భూకారకుడు - కుజుడు

పూర్వజన్మలో పుణ్యం వలన ఈ జన్మలో అదృష్టం యిచ్చేది - నవమం (9), లాభం -11.

1. ప్రశ్నచక్రంలో కుజుడు కేంద్రాలలో (1,4,7,10) వుండి 4,9 అధిపతుల్లో ఒకరితో యుతి పొందితే ఆ స్థిరాస్తి లభిస్తుంది.

2. కుజుడు 11లో వుండి 1,2,4 అధిపతులలో ఒకరిని చూస్తుంటే ఆ స్థిరాస్తి లభిస్తుంది.

3. కుజుడు స్వస్థానం లేదా ఉచ్ఛలో వుండి 2, 4, 11 అధిపతులలో ఒకరిని చూస్తుంటే ఆ స్థిరాస్తి లభిస్తుంది.

4. కుజుడు స్వస్థానం లేదా ఉచ్ఛలో వుండి 4, 9 అధిపతులనిద్దరినీ చూస్తుంటే ఆ స్థిరాస్తి లభిస్తుంది.

5. ప్రశ్నచక్రంలో 2, 4, 9, 11 అధిపతులకు యుతి ఏర్పడితే ఆ స్థిరాస్తి లభిస్తుంది.

వ్యాపార ప్రశ్న

పృచ్ఛకుడు వ్యాపారం చెయ్యవచ్చా లేదా భాగస్వామ్య వ్యాపారం చెయ్యవచ్చాలేదా అని ప్రశ్నిస్తాడు. మొదట సొంత వ్యాపారం చెయ్యవచ్చా లేదా పరిశీలిద్దాం.

బుధుడు వ్యాపారి అనగా బుధుడు వ్యాపారానికి కారకుడు

వ్యాపారానికి చేసే కృషి ప్రయత్నం – 10 వ భావం

1. ప్రశ్నచక్రంలో బుధుడు కేంద్ర కోణాలలో వుంటే వ్యాపారం చేయవచ్చు.
2. ప్రశ్నచక్రంలో బుధుడు ఉపచయాలలో 3, 6, 10, 11 లో వుండి శుక్ర, గురువులలో ఒకరి దృష్టివుంటే వ్యాపారం చెయ్యవచ్చు.
3. ప్రశ్న చక్రంలో లగ్నాధిపతి, దశమాధిపతి యుతి పొందితే వ్యాపారం కలిసి వస్తుంది.
4. ప్రశ్నచక్రంలో దశమాధిపతి బుధుడు యుతి పొందితే వ్యాపారం కలసి వస్తుంది.
5. ప్రశ్నచక్రంలో 2,10,11 అధిపతులు యుతి పొందితే వ్యాపారం కలసి వస్తుంది.
6. ప్రశ్నచక్రంలో 2,6,10 అధిపతులు యుతి పొందితే వ్యాపారం కలసి వస్తుంది.
7. ప్రశ్నచక్రంలో 2,9,10 అధిపతులు యుతి పొందితే వ్యాపారం కలిసి వస్తుంది.

భాగస్వామ్య వ్యాపారం చేయవచ్చా?:
భాగస్వామ్య వ్యాపారానికి క్రిందివి పరిశీలించాలి.
లగ్నాధిపతి – పృచ్ఛకుడు
సప్తమాధిపతి – పృచ్ఛకుని యొక్క వ్యాపార భాగస్వామిని సూచిస్తాడు.
సహజ జాతక చక్రంలో శుక్రుడు సప్తమాధిపతి – కాబట్టి శుక్రుడు కూడా భాగస్వామిని అభివృద్ధిని, శుభాన్ని అన్నింటినీ సూచిస్తాడు.

భాగస్వామ్యం కలసి వచ్చే యోగాలు:

1. సప్తమాధిపతి, లగ్నాధిపతి ఒకరికొకరు కోణంలో వుంటే భాగస్వామ్యం కలసి వస్తుంది (కోణస్థానాలు 1,5,9) పై విధంగా వున్నప్పుడు లగ్నాధిపతి గానీ సప్తమాధిపతి గానీ నీచలో వుండరాదు.

నీచస్థానాలు = రవికి తులనీచ, చంద్రుడు = వృశ్చికం, కుజుడు = కర్కాటకం
గురువు = మకరం, శని = మేషం, బుధుడు = మీనం, శుక్రుడు = కన్య
ఉచ్ఛస్థానాలు = రవి కి మేషం, చంద్రుడు = వృషభం, కుజుడు = మకరం
గురువు = కర్కాటకం, శని = తుల, బుధుడు = కన్య, శుక్రుడు = మీనం

2. సప్తమాధిపతి లగ్నాధిపతి (6,8,12 స్థానాల్లో కాకుండా) కలిసి వుంటే భాగస్వామ్య వ్యాపారం కలిసి వస్తుంది.
3. సప్తమాధిపతి లగ్నాధిపతి పరస్పర పరివర్తన లేదా దృష్టివలన భాగస్వామ్య వ్యాపారం కలసి వస్తుంది.

4. 1,7,10 అధిపతులు యుతి పొందితే వ్యాపారం కలిసి వస్తుంది.

5. 1,7,2,10 అధిపతులు యుతి పొందితే వ్యాపారం కలసి వస్తుంది.

6. 1,7,11 అధిపతులు యుతి పొందితే వ్యాపారం కలసి వస్తుంది.

7. 1,7,9,10 అధిపతులు యుతి పొందితే వ్యాపారం కలసి వస్తుంది.

8. 1,7 అధిపతుల్లు యుతి పొందితే వ్యాపారం కలసి వస్తుంది.

9. 1,7 అధిపతులకు యుతి వీక్షణ లేకున్నా స్వస్థాన, ఉచ్ఛ, మిత్రక్షేత్రాలలో వుండి చంద్రుడు ఉపచయాలలో వుంటే 3,6,10,11 వుంటే వ్యాపారం కలసి వస్తుంది.

10. 1,7 అధిపతులు స్వస్థాన, ఉచ్ఛ మిత్ర క్షేత్రాలలో వుండి బుధుడు కన్యలో ఉచ్ఛలో వుంటే వ్యాపారం కలసి వస్తుంది.

11. 1,7 అధిపతులు స్వస్థాన ఉచ్ఛ మిత్రక్షేత్రాలలో ఉండి బుధుడు పదిలో వుంటే వ్యాపారం కలసివస్తుంది. (ఆ బుధుడు మీనం 10 అయ్యి నీచలో వుండరాదు)

12. 9, 10 అధిపతుల యుతి బ్రహ్మాండమైన విజయాన్ని సూచిస్తుంది.

వ్యాపారం చేయకూడని యోగాలు:

వ్యాపారంలో ఎవరు ఎవరిని మోసం చేస్తారో కూడా యిందులో తెలుసుకోవచ్చు.

1. ప్రశ్న చక్రంలో బుధుడు వక్రగతిలో వుంటే అది వ్యాపార పతనాన్ని సూచిస్తుంది.

2. ప్రశ్న చక్రంలో లగ్నాధిపతికి సప్తమాధిపతితో షష్టాష్టకం పడితే (అంటే ఒకరికొకరు 6,8 స్థానాలలో వుంటే) పృచ్ఛకుడు, భాగస్వామి ఒకరినొకరు మోసం చేసుకోవడానికి ప్రయత్నించి వ్యాపారం పతనం అవుతుంది.

3. ప్రశ్న చక్రంలో లగ్నాధిపతికి గానీ సప్తమాధిపతికి గానీ నీచగ్రహ యుతి వుంటే వ్యాపార పతనానికి సూచన.

4. ప్రశ్నచక్రంలో దశమాధిపతి నీచలో వుంటే వ్యాపారం పతనమౌతుంది.

5. ప్రశ్నచక్రంలో దశమాధిపతి రాహువుతో కలిసి వుంటే పతనమౌతుంది.

6. ప్రశ్నచక్రంలో లగ్నాధిపతి, సప్తమాధిపతి యిద్దరూ శతృక్షేత్రాలలో వుంటే వ్యాపారం పతనమవుతుంది.

7. ప్రశ్న చక్రంలొ 2,11 అధిపతుల్లు నీచలో లేదా శతృక్షేత్రాలలో వుంటే లాభం రానేరాదు.

ఎవరు ఎవరిని మోసం చేస్తారు?

లగ్నాధితి - పృచ్ఛకుడు లేదా మొదటి భాగస్వామి

సప్తమాధిపతి - వ్యాపారంలో రెండవ భాగస్వామి

1. లగ్నాధిపతి వక్రగతిలో వుంటే పృచ్ఛకుడు తన భాగస్వామిని మోసం చేస్తాడు.

2. సప్తమాధిపతి వక్రగతి లో వుంటే రెండవభాగస్వామి పృచ్ఛకుని మోసం చేస్తాడు.

3. ఏద్దైనా వక్రగ్రహం లగ్నాధిపతితో కలిసినా చూసినా పృచ్ఛకుడు 2వ బాగస్వామిని మోసం చేస్తాడు.

4. ఏద్దైనా వక్రగ్రహం సప్తమాధిపతితో కలిసినా చూసినా పృచ్ఛకుని 2వ భాగస్వామి మోసం చేస్తాడు.

5. లగ్నానికి 1,4,10లో రాహువుంటే పృచ్ఛకుడు 2వ భాగస్వామిని నయవంచనతో మోసమే లక్ష్యంగా వ్యాపారం పెట్టించి ముంచివేస్తాడు.

6. సప్తమ స్థానానికి 1,4,10 లో రాహువుంటే 2వ భాగస్వామి నయవంచనతో మోసమే లక్ష్యంగా వ్యాపారం పెట్టించి ముంచి వేస్తాడు.

ఇప్పుడు కలియుగం కాబట్టి మోసమే వృత్తిగా అనేక మంది బ్రతుకుతున్నారు. కొంతమందికి అప్పుతీసుకుని ఎగ్గొట్టటమే వృత్తిగా వుంది. కొంతమందికి డబ్బున్న అమాకుడ్ని వ్యాపారంలోకి దించి ముంచడమే వృత్తిగా వుంది. అందుకే అటువంటి యోగాలు రాయాల్సి వస్తుంది.

7. ధనుస్సు రాశి వారికి నిర్మొహమాటంగా మాట్లాడటం, తనకునచ్చని వ్యక్తులను లేదా సంస్థలను నిలువునా ముంచివేయడం పుట్టుకతో వస్తుంది. ప్రశ్నచక్రంలో చంద్రుడు ధనుస్సు రాశిలో వుంటే పృచ్ఛకుడు (లగ్నాధిపతికాబట్టి) 2వభాగస్తుని ముంచివేస్తాడు.

8. లగ్నాధిపతి 6 లో వుండి రాహువు లేదా కేతువుతో కలసి వుంటే పృచ్ఛకుడు 2వభాగస్వామిని కోర్టుకీడుస్తాడు.

9. సప్తమాధిపతి 6లో వుండి రాహువు లేదా కేతువుతో కలసి వుంటే 2వ భాగస్వామి పృచ్ఛకుడిని కోర్టుకీడుస్తాడు.

10. ప్రశ్న చక్రంలో చంద్రుడు 8లో వున్నా, నీచస్థానమైన వృశ్చికంలో వున్నా వ్యాపారం కోర్టుకెక్కి పతనం అవుతుంది. (అన్నీ బాగున్నా వ్యాపార ముహూర్తంలో కూడా చంద్రుడు నీచరాశి వృశ్చికంలో వుంటే వ్యాపారం కోర్టుకెక్కుతుంది)

11. నీచగ్రహం దుర్గుణాలను, ఉచ్ఛగ్రహం ఆదర్శాలను సూచిస్తుంది.

ప్రశ్నచక్రంలో లగ్నాధిపతి నీచలో వుంటే పృచ్ఛకుని వలన వ్యాపారం పతన మవుతుంది.

ప్రశ్నచక్రంలో సప్తమాధిపతి నీచలో వుంటే రెండవభాగస్వామి వలన వ్యాపారం మునుగుతుంది.

పై పద్ధతులద్వారా ముందే పరిశీలించడం మంచిది. వ్యాపారం పతనం అయ్యాక లేదా కోర్టుకెక్కాక ఎవరివలన వ్యాపారం నాశనమయిందో పై పద్ధతుల ద్వారా తేలికగా తెలుసుకోవచ్చు. కానీ అంతా అయిపోయినాక మేళతాళాల సహితంగా దు:ఖించడంకన్నా ముందే జాగ్రత్తపడటం మంచిది.

12. సప్తమాధిపతి 10 లేదా 12లో వుంటే 2వ భాగస్వామికి కలహ ప్రియత్వం కలిగి వుంటాడు. చిన్న చిన్న విషయాలకే తగాదాలాడుతాడు. తగాదాకు ఎటువంటి చిన్న అవకాశం దొరికినా జారవిడుచుకోడు. తగాదా జరిగినప్పుడు బిర్యానీ తిన్నదానికన్నా అధికంగా తృప్తి పొందుతాడు. తరచుగా సంస్థ వదలి పోతానని కేసు వేస్తానని వింతవింతగా బెదిరిస్తాడు. కొనమెరుపు ఏంటంటే మెడ పట్టి బయటకి గెంటినా అతడు బయటకుపోడు. కేవలం కలహా భోజుడు, కలహ ప్రియుడవుతాడు.

వర్షప్రశ్న: వర్షం కురుస్తుందా లేదా అని వ్యవసాయదారులుగానీ ఇంకెవరైనా ప్రశ్నిస్తే ఈ పద్ధతి ద్వారా సమాధానం చెప్పవచ్చు.

ప్రశ్న చక్రంలో 10వ స్థానం ఆకాశం 4 పాతాళం. (అన్నిరకాల జాతక చక్రాలకు ఈ నియమం వర్తిస్తుంది)

జలతత్త్వ గ్రహాలు - శుక్ర, చంద్రులు

జలతత్త్వ రాసులు - కర్కాటకం వృశ్చికం, మీనం

ఆకులు రాలడానికి (శిశిర రుతువుకు శని అధిపతి)

కరువుకు కారకుడు - శని

వర్షం కురిసే యోగాలు:

1. ప్రశ్న చక్రంలో 10లో జలగ్రహం వుంటే వర్షం కురుస్తుంది.
2. శుక్రుడు జలతత్త్వ రాశిలో వుండి అది కేంద్రమైతే (1,4,7,10) వర్షం కురుస్తుంది.

3. చంద్రుడు జలత్త్వ రాశిలో వుండి అది కేంద్రమైతే సద్యోవృష్టి అనగా వెంటనే కుంభ వర్షం పడుతుంది.

4. శుక్రుడు, బుధుడు, గురుగ్రహాలలో ఏ 2 గ్రహాలు జలరాశులలో వుండి యుతి పొందినా వర్షం కురుస్తుంది.

వర్షం పడని యోగాలు:

1. 10లో శని వర్షం లేదు

2. కుజశనుల యుతి వర్షాన్ని యివ్వదు

3. కుజుడు రాహువు ఆగర్భ శతృవులు. కుజుడు దేవతల సేనాని. రాహువు రాక్షసుల సేనాని. వీరిద్దరూ మహా వీరులు రాజీలేని శతృవులు. కుజుడు ప్రత్యక్ష పోరులో తిరుగులేని వీరుడు కాబట్టి శ్రీమన్నారాయణులవారు తన దేవసైన్యానికి సేనానిగా నియమించుకున్నారు. 10లో కుజుడు లేదా రాహువు వుండి. ఒకరితో ఒకరు యుతి పొందితే వర్షం పడదు.

పారిపోయిన లేదా తప్పిపోయిన వ్యక్తుల గురించిన ప్రశ్న:

ప్రశ్నచక్రంలో తప్పిపోయిన లేదా పారిపోయిన వ్యక్తి - లగ్నం

ఆ వ్యక్తి ప్రయాణ మార్గం	–	సప్తమం
కుటుంబ అనుబంధం	–	ద్వితీయం
సోదర అనుబంధం	–	తృతీయం
సంతాన అనుబంధం	–	పంచమం

ప్రశ్నలగ్నం చరరాశి అయితే	– వ్యక్తి ప్రయాణంలో వున్నాడు.
నవాంశలగ్నం చరరాశి అయితే	– వ్యక్తి ప్రయాణంలో వున్నాడు.
లగ్నం స్థిరరాశి అయితే	– వ్యక్తి ప్రయాణం చేయడంలేదు.

ద్విస్వభావ రాశి లగ్నమయితే

లగ్నస్ఫుటం చరరాశికి దగ్గరలో వుంటే -ప్రయాణం చేస్తున్నాడు
లగ్నస్ఫుటం స్థిరరాశికి దగ్గరలో వుంటే - ప్రయాణం చేయడంలేదు
తప్పిపోయిన / పారిపోయిన వ్యక్తి క్షేమంగా తిరిగి వచ్చే యోగాలు:

1. 4లో శుభగ్రహాలుంటే క్షేమంగా వున్నాడు
2. ప్రశ్న చక్రంలో 2,3,5 లో ఒక చోట శుభగ్రహం వుంటే (2) కుటుంబ బంధం (3), సోదరబంధం లేదా (5) సంతాన అనుబంధాలు జాతకం ప్రకారం మిగిలేవున్నాయి కాబట్టి క్షేమంగా యింటికి చేరుతాడు.
3. 4లో చంద్రుడు - క్షేమంగా యింకొద్ది సేపట్లో యిల్లు చేరుతున్నాడు.
4. 7లో చంద్రుడు - క్షేమంగా తిరుగు ప్రయాణం చేస్తున్నాడు.
5. 10లో చంద్రుడు - క్షేమంగా వున్నాడు ప్రయాణం చేయడంలేదు.
6. కేంద్ర కోణాలలో (1,4,7,10,5,9) శుభగ్రహాలుండి, 3,6,11 లో పాపగ్రహాలుంటే క్షేమంగా యిల్లు చేరుతాడు.
7. ఏదైనా ఒక కేంద్రంలో గురువుండి 1,5,9లో బుధుడు లేదా శుక్రుడుంటే క్షేమంగా యిల్లు చేరతాడు.
8. 11లో రవి, గురు, బుధ, శుక్రులలో 2 గ్రహాలుంటే క్షేమంగా ఇల్లు చేరుతాడు.
9. లగ్నం శీర్షోదయం లేదా చరరాశి అయ్యి 6,7,8 లో శుభులుంటే క్షేమంగా ఇల్లు చేరతాడు.
10. కేంద్రాలలో శుభగ్రహాలుండి 8లో చంద్రుడు ఉండి చరరాశిలో ఉంటే వ్యక్తి తిరుగు ప్రయాణంలో వున్నాడు. క్షేమంగా వస్తాడు.

11. 9లో ఒక శుభ గ్రహం వుంటే తిరుగు ప్రయాణం సుఖంగా జరుగుతుంది.

12. చంద్రలగ్నం ప్రశ్నలగ్నంలలో ఒకటి కనుక శుభకర్తరిలో వుంటే క్షేమంగా ఇల్లు చేరతాడు. శుభకర్తరి అనగా వెనుక ముందు రాశిలో శుభగ్రహాలు వుండుట.

13. సప్తమం ప్రయాణ మార్గం కనుక సప్తమం శుభకర్తరిలో వుంటే అనగా 6,8 లో శుభులుంటే క్షేమంగా ఇల్లు చేరతాడు.

14. 7లో చంద్రుడుండి శుభకర్తరిలో వుంటే బంధువులు లేదా మిత్రుల సలహా మీద ప్రయాణం వాయిదావేసి క్షేమంగా వున్నాడు.

తిరిగిరాని (మరణ) యోగములు:

1. ప్రశ్నలగ్నం పృష్టోదయరాశి అయ్యి లగ్నాన్ని పాపగ్రహాలు చూస్తుండంగా సప్తమం (ప్రయాణ మార్గం) పాపకర్తరిలో వుంటే (6,8 లో పాపులుంటే) మరణం.

2. లగ్నం ఏరాశి అయినా 4,10లో రాహుకేతువులు లేదా కేతురాహువులుంటే తిరిగిరాడు.

3. లగ్నం స్థిర, పృష్టోదయాలలో ఒకటై 8లో శనివుండి క్రూరగ్రహ దృష్టి వుంటే మరణం.

4. లగ్నం పృష్టోదయమైన 7లో ఒక పాపి వుండి చంద్రుడు పాపకర్తరిలో వుంటే తిరిగిరాడు.

5. ప్రశ్న లగ్నాధిపతి శత్రు, నీచక్షేత్రాలలో వుండి అష్టమాధిపతి స్వస్థానం లేదా ఉచ్ఛలో వుంటే ఆయువు తీరిపోయింది.

6. ప్రశ్న లగ్నాధిపతి రాహువు లేదా కేతువుతో కలసి వుండి అష్టమాధిపతి స్వస్థానం లేదా ఉచ్ఛలో వుంటే ఆయువు తీరిపోయింది.
7. ప్రశ్న లగ్నాధిపతి నీచలో వుండి అష్టమాధిపతితో కలసి వున్నా చూసినా మరణం.
8. శుభగ్రహాలు లేదా రవి 12లో వుంటే తిరిగిరాలేడు – ప్రమాదంలో వున్నాడు.
9. 8లో వున్న కుజునికి శని దృష్టివున్నా – తిరిగిరాడు
8లో వున్న శనికి కుజ దృష్టివున్నా – తిరిగిరాడు
10. రవి చంద్రులు 8లో వుండి శని దృష్టివుంటే ఆయుధాల వలన తీవ్ర గాయాలు, తిరిగిరాడు.
11. 8లో పాపగ్రహాలుండి ఆ స్థానానికి పాపగ్రహ దృష్టి వుంటే వ్యక్తి బంధిపబడి (కిడ్నాప్) హింసకు గురి అవుతున్నాడు.
12. ప్రశ్న లగ్నాధిపతి నీచలో ఉండి 8లో కుజుడు ఉంటే తిరిగిరాడు.
13. ప్రశ్న లగ్నాధిపతి రాహువుతో కలసి ఉండి 8లో కుజుడు ఉంటే తిరిగి రాడు.

ఇంటికి తిరిగి చేరే సమయ నిర్ణయం:

తిరిగి వచ్చే యోగాలున్నాప్పుడు సమయ నిర్ణయం చేయాలి.

1. 4లో శుభగ్రహాలు వుంటే అదేరోజు లేదా రెండవ రోజుకి వస్తాడు.
2. 4లో చంద్రుడుంటే అదేరోజు ఇంటికి చేరుతాడు.
3. సప్తమం మార్గం కాబట్టి సప్తమాధిపతి ఎప్పుడు వక్రిస్తే అప్పుడు ఇంటికి తిరిగి చేరతాడు.

4. సప్తమాధిపతి గోచారంలో లగ్నాధిపతి లేదా లగ్నంలలో ఎవరిని ముందుకలిస్తే ఆ రోజు ఇల్లు చేరతాడు.

5. లగ్నాధిపతి లగ్నంలో వుండి సప్తమంలోకి గోచారరీత్యా చంద్రుడు ప్రవేశించినరోజున యింటికి చేరుతాడు.

కోర్టుకేసులు - ప్రశ్న

6-న్యాయస్థానం, 10 - పోలిస్ స్టేషన్

బెయిల్ దొరుకుతుందా లేదా : లగ్నంనుంచి 6వ స్థానం న్యాయస్థానం, 10 - పోలిస్ స్టేషన్ (ప్రశ్నతో సహా అన్ని జాతకాలకు ఇది వర్తిస్తుంది). జైలుకు అధిపతులు: కుజ, శని, రాహువులు. ఈ మూడు గ్రహాలలో ఒకరి వలన లేదా అందరి వలన వ్యక్తి జైలుపాలు అవుతాడు.

1. ప్రశ్నలగ్నంలో 6లో ఒక క్రూర గ్రహం వుంటే బెయిల్ ఖచ్చితంగా దొరుకుతుంది. (క్రూరగ్రహాలు రవి, కుజ, శని, రాహువు, కేతువు)

బెయిల్ కావలసిన వ్యక్తి లగ్నంనుంచి 6లో ఒక క్రూరగ్రహం వున్న సమయాన్ని ముహూర్తంగా పెట్టుకుని బెయిల్ పిటీషన్ వేసుకోవాలి. అప్పుడు ఖచ్చితంగా బెయిల్ దొరుకుతుంది.

2. 3,6,11 స్థానాలలోని 2 స్థానాలలో క్రూర గ్రహాలు వుంటే బెయిల్ దొరుకుతుంది.

బెయిల్ దొరకదేమోనని భయపడు తున్నప్పుడు చేయవలసిన పనులు:

న్యాయమూర్తి	-	గురుగ్రహం
పోలిస్ ఆఫీసర్	-	కుజుడు
పోలిస్ స్టేషన్‌లో, న్యాయస్థానంలో దిగువ తరగతి సిబ్బంది	-	శని
అన్ని సమయాలలో అదృష్టానికి అధిపతి	-	రాహువు

చేసిన నేరం ప్రచారం చేసే వ్యక్తులు, మీడియా యితర సాధనాలు - బుధుడు, కేతువు.

దానద్రవ్యములు: రవి-గోధుమలు, చంద్రుడు - బియ్యం, కుజుడు - కందిపప్పు, కందులు, బెల్లం.
రాహువు - మినుములు, గురువు - శనగలు, శని - నల్లనువ్వులు
బుధుడు - పెసలు, కేతువు - ఉలవలు - పైవన్నీ 3 కె.జీలు దానం యివ్వాలి.

బెయిల్‌కోసం పరిహారాలు:

1. న్యాయమూర్తి వారు బెయిల్ పిటీషన్ తిరస్కరింస్తారని అనుమానం లేదా భయం కలిగితే 3 కె.జిల శనగలు దానం చేస్తే బెయిల్ దొరుకుతుంది.
2. పోలిస్ ఆఫీసర్ బెయిల్ పిటీషన్ వ్యతిరేకించినా బెయిల్ దొరక్కపోవచ్చు. కాబట్టి పోలిస్ ఆఫీసర్ ఆమోదించడని భయం సందేహం కలిగితే 3 కేజీల కందిపప్పు, 3 కేజీల బెల్లం దానం చేయాలి.
3. ఒక వేళ తాత్కాలికంగా అరెస్టు అయితే జైలులో ఎంక్వయిరీ పేరిట చిత్రహింసలు, లాకప్ డెత్ జరగకుండా శని, కుజ, రాహు దానాలు చేస్తే ఎవరూ బాధించలేరు.
4. చేసిన నేరం మీడియా, వ్యక్తులు అల్లరల్లరి చేయకుండా పరువు పోకుండా వుండాలంటే - బుధ, కేతు దానాలు చేయాలి.

సుదర్శన చక్రం

తప్పు చేస్తే ఎంతటి వ్యక్తి అయినా ధర్మ చక్రం పదును రుచి చూసి శిక్ష అనుభవించితీర వలసినదే. భగవంతుడు ధర్మస్వరూపుడు. అధర్మానికి

పాల్పడిన వారంతా ఆయనకు శత్రువులే. భక్తికి లేదా న్యాయానికి కట్టుబడిన వారికి ఆయన దగ్గరిబంధువై, అన్నీ తానై సర్వవేళలా కాపాడుకుంటాడు. ధర్మాలకు, వేదాలకు, సృష్టిధర్మాలకు విరుద్ధంగా ఏ వ్యక్తీ ప్రవర్తించరాదు. పై పరిహారాలన్నీ అమాయకంగా కేసులో యిరుక్కున్నవారికీ అజ్ఞానజనితమైన తప్పులు చేసుకుని ప్రాయశ్చితం చేసుకోదలచిన వారికే. అన్నీ తెలిసి నేరాలు చేసే వారికి నేరాలే వృత్తిగా బ్రతికే వారికి పై పరిహారాలు ఉలకవు పలకవు.

న్యాయమూర్తిగా న్యాయ ధర్మ సింహాసనాన్ని అధిష్టించిన వారు - గురుగ్రహమే. న్యాయమూర్తి సాక్షాత్తు గురుగ్రహ స్వరూపమే - వీరిద్దరి అనుగ్రహం సాధించడానికి తాళింపు వేసిన శనగలు - 3 కేజీలు పేదవారికి లేదా సాయి బాబా లేదా రాముని గుడిలో దానం యిస్తే బెయిల్ సులభంగా దొరుకుతుంది.

కేసు ఎవరు గెలుస్తారు:

ప్రశ్న చక్రంలో 3 నుండి 8 వరకు గల స్థానాలు - పృచ్ఛకుడు

ప్రశ్న చక్రంలో 9 నుండి 2 వరకు గల స్థానాలు - రెండవ పార్టీ

1. పృచ్ఛకుని భావాలలో (3 నుండి 8 లోపు) శుభగ్రహాలుంటే పృచ్ఛకునిదే విజయం.
2. 9 నుండి 2లోపు శభగ్రహాలుంటే రెండ పార్టీది విజయం.

రెండుపార్టీలు నష్టపోయే సందర్భం: ఇది ఇరువురు రాజీ పడవలసిన సందర్భం

1. లగ్న సప్తమాధిపతులు కలసివుంటే చాలాకాలం పాటు వాయిదాలకు తిరిగి డబ్బులు, చెప్పులు రెండూ అరిగిపోయి పగ, ప్రతీకారం కరిగిపోయి

క్రుంగి పోతారు.

2. 1,11లో క్రూర గ్రహాలుంటే రాజీ పడినట్టు పడి రెట్టించిన పగ, ప్రతీకారంతో కోడి పుంజులవలే మదించిన పోట్టేళ్ వలే కోర్టులో మళ్ళీ తలపడతారు.

3. రవి చంద్రులిద్దరినీ పాప గ్రహాలు కలిసినా చూసినా 2 పార్టీలు దీర్ఘకాలం కోర్టులో తలపడి లాయర్లను, పోలీసులను బాగా సంపన్నులను చేసిన తరువాత జ్ఞానోదయం అవుతుంది కానీ అప్పటికి ఆస్తి, డబ్బు కరిగిపోయి కథ కంచికి చేరుతుంది.

4. ప్రశ్నచక్రంలో శని, చంద్రున్ని చూస్తుంటే వ్యక్తులు, పోలిస్ వ్యవస్థ, న్యాయవ్యవస్థ మొత్తం ప్రపంచం పృచ్ఛకునికి వ్యతిరేకంగా మారుతుంది. శనిదానాలు చేస్తే కష్టం మీద పని అవుతుంది.

5. ప్రశ్న లగ్నంలో ఇద్దరు పాపులుంటే బెయిలు దొరకదు అతడు ఊచలు లెక్కించ వలసిందే.

6. లగ్నాధిపతి, 6వఅధిపతి (1,5,9 కోణ స్థానాలు ఒకరికొకరు) కోణస్థితిలో వుంటే బెయిల్ దొరుకుతుంది.

నష్టజాతక ప్రశ్న:

జన్మ జాతక చక్రం లేనివారికి లేదా పోగొట్టుకున్న వారికి జాతకచక్రం తయారు చేయు విధానమే 'నష్టజాతక ప్రశ్న'

జాతకుని జన్మ సంవత్సరం కనుగొనుట : ప్రప్రథమంగా ప్రశ్నచక్రం వేసుకోవాలి. కంప్యూటర్ ద్వారా అయితే డిగ్రీలతో సహా వస్తుంది. లేదంటే పంచాంగం ద్వారా డిగ్రీలతో సహా ప్రశ్న చక్రాన్ని తయారు చేయాలి. ఈ చక్రానికి హెూర, ద్రేక్కాణ, నవాంశ, ద్వాదశాంశ, చక్రాలు నిర్మించాలి.

ద్వాదశాంశలో చంద్రుడున్నరాశి జన్మచక్రంలో గురువున్న రాశిని సూచిస్తుంది. లేదా ప్రశ్న లగ్నస్ఫుటం మొదటి ద్రేక్కాణంలో ఉంటే గురువును లగ్నంలో వెయ్యాలి. లగ్నస్ఫుటం రెండవ ద్రేక్కాణంలో ఉంటే 5లో, మూడవ ద్రేక్కాణంలో ఉంటే 9లో గురువు ఉంటాడు.

వ్యక్తిని బట్టి సుమారుగా అతని వయసు ఊహించి, గురువున్న రాశిని బట్టి అతడి వయసును లెక్కించాలి. ఈ రకంగా జన్మ సంవత్సర గణన జరుగుతుంది.

ఆయనం: ప్రశ్నచక్రంలో మొదటి 15 డిగ్రీలు మొదటి హోరా 16 నుంచి 30 డిగ్రీలు 2వ హోరా (ఇదే ఇంగ్లీషులో హవర్‌గా మారింది). లగ్న స్ఫుటం మొదటి హోరాలో వుంటే ఉత్తరాయణం. రెండవ హోరాలో వుంటే దక్షిణాయనం.

ఉత్తరాయణంలో రవి మకరరాశి నుండి మిధున రాశి వరకు గల రాశుల్లో వుంటాడు.

దక్షిణాయనంలో రవి కర్కాటకం నుండి ధనుస్సు రాశిలోపు గల రాశుల్లో వుంటాడు.

ఋతువు: లగ్నంలో 3 ద్రేక్కాణాలుంటాయి. 1 నుండి 10 డిగ్రీలు ప్రధమ ద్రేక్కాణం. 11 నుండి 20 రెండవ ద్రేక్కాణం, 21 నుండి 30 మూడవ ద్రేక్కాణం.

లగ్నంలో మొదటి ద్రేక్కాణానికి లగ్నాధిపతి, రెండవ ద్రేక్కాణానికి పంచమాధిపతి, 3వ ద్రేక్కాణానికి నవమాధిపతి అధిపతులు.

ద్రేక్కాణాధిపతిని నిర్ణయిస్తే ఋతువు (2 మాసాలు) తెలుస్తుంది.
రవి – గ్రీష్మఋతువు, కుజుడు – గ్రీష్మ ఋతువు
చంద్రుడు–వర్ష ఋతువు గురువు – హేమంత ఋతువు
శుక్రుడు – వసంత ఋతువు శని – శిశిర ఋతువు
బుధుడు – శరదృతువు. లగ్నం ఏ ద్రేక్కాణంలో ఉంటే ఆ ద్రేక్కాణాధిపతి ఋతువులో జననం ఉన్నట్లు గ్రహించాలి.

నెల తెలుసుకొనుట: ఒక్కొక్క ద్రేక్కాణం 10 డిగ్రీలు వుంటుంది. అర్ధ ద్రేక్కాణం = 5 డిగ్రీలు. లగ్న స్ఫుటం 13వ డిగ్రీలో వుంటే 2వ ద్రేక్కాణం ప్రథమార్ధంలో వుంది. అనగా ఒక్కొక్క ద్రేక్కాణం 20 రోజులకు సమానంగా తీసుకుంటే 3 ద్రేక్కాణాలు ఒక ఋతువుకు (2నెలలకి) సమానం. ఇక్కడ ఒక డిగ్రీ 2 రోజులకు సమానం. కాబట్టి ఆ ఋతువులో ఒక నెలగడిచి రెండవ నెలలో 6 రోజులు గడిచినట్లు గుర్తించాలి.
పగలా, రాత్రా?
పగలు బలం కల్గిన రాశులు : సింహం, కన్య, తుల, వృశ్చికం, కుంభం, మీనం
రాత్రి బలం కల్గిన రాశులు: మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, ధనుస్సు, మకరం
ప్రశ్నలగ్నం పగలు బలం కల్గిన రాశుల్లో వుంటే రాత్రి జననం గా తీసుకోవాలి.
ప్రశ్నలగ్నం రాత్రి బలం కల్గిన రాశుల్లో వుంటే పగలు జననం గా తీసుకోవాలి.

తిథి: రవి వున్న రాశి నుండి ఈ విషయం తెలుసుకోవాలి. రవి వున్న రాశి 30 డిగ్రీలు 30 తిధులుగా తీసుకోవాలి. మొదటి 15రోజులు (శుక్లపక్షం) లేదా 15 డిగ్రీలు శుక్లపక్షం. రెండవ 15 రోజులు లేదా డిగ్రీలు కృష్ణపక్షం. రవి వున్న డిగ్రీ తిథి అవుతుంది. రవి ఆ రాశిలో 5వ డిగ్రీలో వుంటే అది శుద్ధ పంచమి.

సమయ నిర్ణయం: ప్రశ్నలగ్నంలోని 30డిగ్రీలు 30 ఘడియలకు సమానం ఘడియ: 24 నిముషాలు, పగటికాలం 12 గంటలు, రాత్రికాలం 12గంటలు ఉంటాయి.

24 × 30 = 720 నిముషాలు దీనిని గంటలలోకి మార్చుకుంటే = 12 గంటలు.

లగ్నస్ఫుటం ఎన్ని డిగ్రీలలో వుంటే అన్ని ఘడియలు తర్వాత జననం జరిగినది.

లగ్నం 10వడిగ్రీలో వుంటే 10 ఘడియలు గడిచాయి = 10ఘడియలు × 24 = 240 నిమిషాలు లేదా 4 గంటలు గడిచింది. (పైన పగలా, రాత్రా అన్నది నిర్ణయించాం)

- వచ్చిన సమయం పగలు అయితే సూర్యోదయ సమయానికి పై నాలుగు గంటలు కలిపితే జనన సమయం వస్తుంది.

రాత్రి జననమయితే సూర్యాస్తమయ సమయానికి 4 గంటలు కలిపితే రాత్రి జనన సమయం తెలుస్తుంది.

ఇప్పుడు చంద్రుడున్న నక్షత్ర స్ఫుటం నుండి దశలు గుణించి జాతక ఫలాన్ని చెప్పాలి.

మేలావకం లేదా పొంతనలు: క్రింది విషయాలు స్త్రీ, పురుషులిద్దరికి వర్తిస్తాయి.

1. పొంతనలు లేదా మేలాపకం 36 గుణాలకు ఉంటుంది. 18 గుణాలు వుంటే వివాహానికి అనుకూలంగా భావించాలి.

2. ఏక నక్షత్రం, ఏక పాదం పనికిరాదు. ఏక నక్షత్రం పాద భేదంతో పనికివస్తుంది.

3. త్రి జ్యేష్ఠ పనికిరాదు.

4. ఒకే గణంవారికి వివాహం ఉత్తమం, దైవ మనిషి గణాల మధ్య వివాహం మధ్యమం. దేవ రాక్షస గణాల మధ్య వివాహం అధమం. మనుష్య రాక్షస గణాల మధ్య వివాహం నిలవదు.

5. కుజదోషం ఉన్నవారు కుజదోషం ఉన్నవారిని, కుజదోషం లేనివారు కుజదోషం లేనివారిని వివాహం చేసుకోవాలి.

కుజదోషం: లగ్నం లేదా చంద్రుని నుండి 2, 4, 7, 8, 12 లలో కుజుడుంటే